
2లో...

## బాబా సాహెబ్ ఆలోచనలను అమలు చేయడమే అసలైన నివాళి

విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 35

సహర్

ఉ॥ 04 : 33





# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 15, ఏప్రిల్ 2023 | 16 పేజీలు

**శాలిగౌరారం, ప్రభాతవార్త :** 2019 ఎలక్షన్‌లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడంతో మహిళా సర్పంచ్, ఎంపిటిసిలుగా పోటీ చేసి గెలుపొందారు. కానీ పాలన పగ్గాలు, పెత్త నం మాత్రం ఆమె చేతిలో ఉండవు. భర్త చేతిలోనో, కుటుంబ సభ్యు ల చేతిలోనో ఉంటాయి తప్ప ఏ ఒక్క విషయం లోను స్వాతంత్ర్యం ఉండదు. ఆమె తప్పని సరైతే తప్ప ఇంటి గడప దాటడం లేదు.మహిళలు సర్పంచ్‌లుగా మూడేళ్లు పూర్తి చేసుకోని నాలుగో ఏడాది పదవి కాలంలోకి అడుగు పెట్టారు. వీరిలో 10 శాతం మహిళలు సైతం సొంతంగా నిర్ణయాలు తీసుకోవడం లేదు. అసలు ఆయా గ్రామాల్లో ఏం జరుగుతుందనే విషయం సైతం వారికి తెలియకపోవడం శోచనీయం. నిధులు డ్రా చేయడానికి చెక్కులపై తీర్మానాలపై సంతకాలు చేసేందుకు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించే సమయంలో ఫోటోలకు ఫోజులు ఇవ్వడం రిబ్బన్ కటింగ్ చేయడం కొబ్బరికాయ కొట్టడానికే పరిమితం అవుతున్నారు.

# పతులదే.. పెత్తనం

2 లో..

రబ్బర్ స్టాంపులా మహిళా ప్రజాప్రతినిధులు

గ్రామపంచాయతీలో పెరిగిపోతున్న భర్తల పెత్తనం

అధికారుల నిర్లక్ష్యం...

కుంటుపడుతున్న అభివృద్ధి



## పాఠశాలల ప్రారంభం నాటికి..

# యూనిఫాంల పంపిణీ

వివరాలు 2 లో..




వేసవి సెలవుల్లో కుట్టించేందుకు చర్యలు

హెచ్‌ఎంలు, ఎస్‌ఎంసి చైర్మన్‌లదే కుట్టించే బాధ్యత

**నడిగూడెం, ప్రభాతవార్త**

ప్రతి ఏటా విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే యూనిఫామ్, పుస్తకాలు సకాలంలో విద్యార్థులకు సరఫరా కావడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రతి సంవత్సరం రెండు జతల యూనిఫామ్ పంపిణీ చేస్తారు. అవి కూడా వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పున:ప్రారంభం నాటికి విద్యార్థులకు అందించాల్సి ఉంటుంది. కానీ పలు పరిస్థితులు కారణంగా విద్యా సంవత్సరం



2 లో..

# ప్రమాదకరంగా మూలమలుపులు

ఇరుకైన సందుల్లో వాహనదారుల ఇబ్బందులు

ప్రతినిత్యం ప్రమాదాలే

హారన్ కొట్టకుంటే అంతే సంగతి

చండూరు మండలంలోని రోడ్ల పరిస్థితి మరీ దారుణం

**చండూరు, ప్రభాతవార్త:**

ప్రమాదకర మూలమలుపులతో గ్రామాలలోని ప్రధాన రహదారులలో వాహనచోదకులు నానా తంటాలు పడుతున్నారు. ప్రతి నిత్యం ప్రమాదాలకు నెలవుగా మారింది.ఇదీ నల్లగొండ జిల్లా చండూరు మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రధాన రహదారుల పరిస్థితి.చండూరు మండలకేంద్రంనుండి కేవలం కనగల్ మండలానికి తప్ప వేరే రహదారి సాఫీగా కనపడదు.మర్రిగూడ మండలానికి వెళ్లే రహదారి పేరుకు డబుల్‌రోడ్డుకాని మున్సిపల్ కేంద్ర

# నియోజకవర్గాలకు చేరిన రంజాన్ పండుగ కానుకలు

నియోజవర్గ కేంద్రాలకు రంజాన్ పండుగ కానుకలను అధికారులు పంపారు. అక్కడి నుండి మండల కేంద్రాలకు పంపి ముస్లింలకు రంజాన్ తోఫా అందించ నున్నారు.సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు 6500 గిఫ్టు ప్యాక్‌లు కేటాయించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఎక్కువగా కోదాడ నియోజ కవర్గానికి గిఫ్టు ప్యాకులు కేటాయించినట్లు సమాచారం. అంతే కాకుండా ఇఫ్తార్ విందుకు జిల్లాకు రూ. 13 లక్షలు ప్రభుత్వం విడుదల చేసింది. ముస్లిం కమిటీలు ఎక్కడైతే ప్రాంతాలను నిర్ణయిస్తారో అక్కడే ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయనున్నారు. ఇదిలా ఉండగా నిరుపేద ముస్లింలను గుర్తించేందుకు కానుకల పంపిణీకి గాను ఒక్కొక్క నియోజకవర్గానికి నోడల్ ఆఫీసర్లను నియమించారు.

3లో...



జిల్లాకు 6500 కానుకల కేటాయింపు

పంపిణీకి ఏర్పాట్లు

ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీ

# పతిదే పెత్తనం

**(మొదటి పేజీ తరువాయి..)**

శాలిగౌరారం మండలంలో మొత్తం 24 గ్రామపంచాయతీలు ఉండగా 14 మంది మహిళలు సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. మూడేళ్ళ పూర్తి చేసుకొని నాలుగో ఏడాది పదవి కాలంలోకి అడుగు పెట్టారు. వీరిలో 10 శాతం మహిళలు సైతం సొంతంగా నిర్ణయాలు తీసుకోవడం లేదు. గ్రామ సర్పంచ్‌గా ఇంట్లో నుంచి కాలు మెదపడం లేదు. అసలు ఆయా గ్రామాల్లో ఏం జరుగుతుందనే విషయం సైతం వారికి తెలియకపోవడం శోచనీయం. నిధులు డ్రా చేయడానికి చెక్కులపై తీర్మానాలపై సంతకాలు చేసేందుకు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించే సమయంలో ఫోటోలకు ఫోజులు ఇవ్వడం రిబ్బన్ కటింగ్ చేయడం కొబ్బరికాయ కొట్టడానికే పరిమితం అవుతున్నారు. పరిపాలన వ్యవహారాలన్ని వారి భర్తలే చక్క బెడుతున్నారు. క్షేత్రస్థాయిలో వీరి యజమాయిషిని అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు నోరు మెదపడం లేదు. ప్రజాప్రతినిధులు భర్త ప్రజాప్రతినిధులుగా వ్యవహరించొద్దని అనేకమార్లు పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ ఆదేశించారు. వారిలో మార్పు కనిపించడం లేదు. పరిపాలన వ్యవహారాల్లో సభలు సమావేశాల్లో మహిళ ప్రజాప్రతినిధికి బదులు భర్తలు బంధువులే కూర్చుంటే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు ప్రోత్సహించిన సంబంధిత అధికారులపై పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 37(5) ప్రకారం చర్యలు తీసుకోవాలి కాని శాలిగౌరారం మండలంలోని సంబంధిత శాఖ అధికారులు పంచాయతీరాజ్ చట్టాన్ని సర్పంచ్‌లకు చుట్టంలా మారారని అందుకే చర్యలు తీసుకోవడంలో వెనకబడుతున్నారని పలువురు మండల వాసులు ఆరోపిస్తున్నారు. మండలంలో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన మహిళలకు గ్రామాల్లో జరుగుతున్న పాలన పరమైన అన్ని విషయాలు ఖచ్చితంగా తెలియాల్సిందే. కాని కొన్ని గ్రామపంచాయతీలోని మహిళ సర్పంచ్‌లకు ఆయా గ్రామాల్లో ఎన్ని నిధులు మంజూరయ్యాయో ఏయే పనులు చేపట్టాలో ఎన్ని పనులు పూర్తి చేశారనే కనీస వివరాలు కూడా తెలియడం లేదు. ఈ విషయంలో సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. భర్తల పెత్తనంతో మహిళా ప్రజాప్రతినిధులంతా రబ్బర్ స్టాంపులా మిగిలిపోతున్నారు. కొందరు మహిళా ప్రజాప్రతినిధులు తమదైన శైలిలో రాణిస్తున్న అధికారుల ప్రోత్సాహం లభించడం లేదు. పరిపాలనలో మహిళా ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ ఎప్పటికప్పుడు మండలస్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన ఎంపిడిఓ, ఎంపిఓలు అలసత్వం వహిస్తున్నారు. జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారుల వద్ద మహిళా ప్రజాప్రతినిధుల ఫోన్ నెంబర్లు సైతం ఉండవు. అధికారులు కూడా భర్తలతోనే మాట్లాడి నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆయా గ్రామపంచాయతీల్లో అసలు సర్పంచ్ ముఖం కూడా స్థానిక అధికారులకు తెలియదంటే అతిశయోక్తి కాదు. అధికారిక, ప్రభుత్వ కార్యక్రమంలో సమావేశాలలో సైతం భర్తలే హాజరవుతున్నారు. మహిళ ప్రజాప్రతినిధులను ప్రోత్సహించి మహిళా సాధికారత కోసం కృషి చేయాల్సిన అధికారులే బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారు. సంబంధిత అధికారులు సర్పంచ్(భర్త)ల ఆగడాలను నిరోధించాల్సింది పోయి ఏం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీనిని బట్టి వీరి మధ్య కుదుర్చుకున్న చీకటి వ్యవహారం బహిరంగంగానే తేట తెల్లమవుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సర్పంచ్ భర్తల యజమాయిషి లేకుండా చూడాలని కోరుతున్నారు.



# బాబా సాహెబ్ ఆలోచనలను అమలుచేయడమే అసలైన నివాళి

## విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

**సూర్యాపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఖమ్మం జంక్షన్‌లో శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ కాంస్య విగ్రహానికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ బాబా సాహెబ్ ఆలోచనలను అలుచేయడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని అన్నారు. నవ రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి మహోత్సవ వేడుకలు సూర్యాపేటలో వైభవంగా జరిగాయి అన్నారు. దేశంలో కేసీఆర్ మాత్రమే అంబేద్కర్ స్ఫూర్తిని గుర్తించారు అన్నారు. సామాజిక సమానత్వం కోసం ఆయన కట్టుబడి ఉన్న తీరు ప్రజాస్వామ్యానికి వెన్నెముకగా నిలుస్తుందని అన్నారు.

# పాఠశాలలు ప్రారంభం నాటికి యూనిఫామ్ పంపిణీ

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రారంభమైన రెండు, మూడు నెలలకు యూనిఫామ్ పంపిణీ చేస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇచ్చే రెండు జతల యూనిఫామ్ అయినా సకాలంలో అందజేస్తే విద్యార్థులకు ప్రయోజనకంగా ఉంటుంది. జాప్యం జరగకుండా ఉండేందుకు గాను 2023-24 విద్యా సంవత్సరంలో మాత్రం సకాలంలో యూనిఫామ్ అందించేందుకు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ముందస్తు ప్రణాళికను రూపొందించి చర్యలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పున: ప్రారంభం నాటికి యూనిఫామ్ విద్యార్థుల చేతుల్లో ఉండేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ముందుగానే క్లాత్ తెప్పించి కుట్టించి ఇవ్వనున్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో కొత్త డిజైన్లతో కార్పోరేట్ తరహాలో యూనిఫామ్ కుట్టించి విద్యార్థులకు అందించనున్నారు. ఈ నెల 25 నుండి వేసవి సెలవులు ఇస్తారు. సెలవుల్లోనే యూనిఫామ్ కుట్టించి ప్రక్రియ పూర్తిగావించేందుకు ప్రణాళికాబద్దంగా అధికారులు ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారో యు డైస్ ప్రకారం ముందుగానే వివరాలు సేకరించారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యు డైస్ ఫారాలు విద్యాశాఖ ఉన్నతాధికారులకు సమర్పించారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నారో ఆయా జిల్లా విద్యాశాఖ అధికారుల వద్ద వివరాలు ఉన్నాయి. సదరు వివరాల ప్రకారం యూనిఫామ్ కుట్టించి జూన్ 12 నాటికి సిద్ధం చేసి విద్యార్థులకు పంపిణీ చేయనున్నారు. కొత్త డిజైన్లతో యూనిఫామ్ కుట్టించి విద్యార్థులు యూనిఫామ్ పట్ల ఆసక్తి చూపేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థుల సంఖ్యకనుగుణంగా ముడి వస్త్రాలను తెప్పించి కొలతలు తీసుకుని వేసవి సెలవుల్లో కుట్టించి సిద్ధం చేయనున్నారు. ముడి వస్త్రాలను టైలర్ల వద్దకు చేర్చి అక్కడే కుట్టించి పాఠశాలలకు చేర్చనున్నారు. 1వ తరగతి నుండి 3వ తరగతి చదువుతున్న బాలికలకు ఫ్రాక్‌లు ఒక రకంగా 4, 5 తరగతుల విద్యార్థులకు స్కర్ట్, కుచ్చిళ్లతో యూనిఫామ్ కుట్టనున్నారు. చొక్కాలను కూడా డిజైన్లతో కుట్టే విధంగా విధానాలను రూపొందించి టైలర్లకు తెలియజేస్తారు. 6వ తరగతి నుండి 12వ తరగతి చదువుతున్న బాలికలకు పంజాబీ డ్రెస్ మాదిరిగా యూనిఫామ్‌ను తయారు చేస్తారు. బాలురకు నూతన డిజైన్లలో యూనిఫామ్ కుట్టించి అందించనున్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో యు డైస్ ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని పాఠశాలలు ఉన్నాయి, ఎంత మంది విద్యార్థులు చదువుకుంటున్నారో వివరాలు అందుబాటులో ఉన్నాయి. సదరు వివరాల ప్రకారం ఎన్ని మీటర్ల ముడి వస్త్రం అవసరమో తెప్పించి ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల దుస్తులు అందించనున్నారు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్లకు యూనిఫామ్ కుట్టించే బాధ్యతలు అప్పగించారు. వేసవి సెలవుల్లో యూనిఫామ్ కుట్టించే ప్రక్రియ పూర్తిగావించేలా ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్లు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా మన ఊరు – మన బడి పథకం కింద కూడా పాఠశాలల్లో సౌకర్యాలను కల్పిస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సదరు పథకం కింద పనులన్నీ పూర్తిగావించి కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయనున్నారు. మన ఊరు – మన బడి పథకం కింద ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కలుగుతుంది. ఈ విద్యా సంవత్సరంలో 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించడంతో పాటు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడంతో 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉ ంటుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. అందుకే వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ యూనిఫామ్‌తో పాటు పుస్తకాలను కూడా సరిపడా సరఫరా చేసి పాఠశాలలను మరింత బలోపేతం చేసి విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి చేసే విధంగా ప్రణాళికాబద్దంగా అధికారులు, ఉపాధ్యాయులు ముందుకు సాగుతున్నారు.

# ప్రమాదకరంగా మూలమలుపులు

**(మొదటి పేజీ తరువాయి..)**



పరిధి దాటితే చాలు అన్ని గుంటల మయంతో ప్రతినిత్యం ప్రాణగండమే. అందులోనూ చండూరు నుండి గట్టుపల రహదారి మరీ ధారుణం.ఒక ఊరిలో బాగుండి మరో ఊరిలో బాగుంది అని చెప్పడానికి వీలు లేకుండా దారిపొడుగునా గతుకులు, గుంతలు దర్శనమిస్తాయి.

**పుల్లేంల, తాస్కానిగూడెం గ్రామాల నడిబొడ్డులో ప్రమాదకరగా మూలమలుపులు:**

పెల్లెంలగ్రామంలో ప్రధాన రహదారి గట్టుపనపల్ వైపు వెళుతుండగా మరీ ధారుణంగా ఉంది.ఎదురుగా వచ్చే ఏ వాహనం కనపడదు.కనీసం నడుచుకుంటూ వచ్చే బాటసారికూడా కనబడకపోవడంతో ప్రతి నిత్యం ప్రమాదాలకు నెలవైంది.గ్రామ ప్రధాన కూడలినుండి గ్రామం దాటేవరకు ఒక వాహనం వెళుతుండా మరో వాహనం ఎదురుగా వస్తే ఇక అంతే.ఎవరో ఎకరు రివర్స్‌గేర్ వేయాల్సిందే.లేకుంటే సెంటర్‌నుండి వచ్చే వాహనం హారన్ మోగిస్తూ ఊరు దాటాల్సిందే. ఇదే చందంగా తాస్కానిగూడెం గ్రామంలోని మూలమలుపు పేరుకు డబుల్ రోడ్డు కనీ,గ్రామ ప్రధాన కూడలిలో మూలమలుపు ప్రమాదకరంగా మారింది.ఆ రోడ్డుగుండా ఆర్‌టిసి బస్సు కనబడకపోవడంతో ప్రతి నిత్యం ప్రజా రవాణాకై ఆటోలు చాలా నడిపిస్తూ ఉంటారు. వీటికి తోడు పత్తికూలీల ఆటోలు, పత్తిలారీలు ఎక్కువగా నడుస్తుంటాయి.దీంతో ఆ గ్రామంలో మూలమలుపుల్లో నానా తంటాలు పడుతుంటారు. ఆటోలలో ప్రయాణించే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయంగా ప్రయాణిస్తుంటారు.

నడికుడ గ్రామంలో అటు చెరువుకట్ట ఇటు పొలాలు మధ్యలో చిన్న సింగిల్‌రోడ్డు అందులో గుంతలతో మరీ ధారుణంగా తయారయ్యింది.దీనికి తోడు చర్లగూడెం ప్రాజెక్టుకు తరలిస్తున్న బంకమట్టి టిప్పర్లతో ప్రతి నిత్యం వందలసార్లు అటుఇటు తిరుగుతుండటంతో పురాతన రోడ్డు సైతం పురావస్తు తవ్వకాల మాదిరిగా మారాయి.అవే టిప్పర్లు బంగారుగడ్డ మీదుగా దోనిపాముల గుండా వెళుతుండటంతో డబుల్ రోడ్డు కాస్తా గుంతల రోడ్డుగా మారాయి.దీంతో ప్రతినిత్యం ప్రమాదాలకు కొరత లేకుండా పోయింది.మరో రోడునడ చండూరు మండల కేంద్రంనుండి గుర్రంపోడ్ రోడ్డు కస్తాల గ్రామం గుండా వెళుతుంది.ఇక ఈ రోడ్డు పట్టించుకునే నాధుడే లేడు.అటు నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధి వట్టికోడు గ్రామం వరకు అంటే కస్తాల గ్రామ శివారు వరకు. ఇటు మునుగోడు నియోజకవర్గంలో కేవలం కస్తాల గ్రామం ఒక్కటే ఉండటంతో చండూరునుండి గుర్రంపోడ్ వరకు16కి.మీ.ల రోడ్డు మరీ దరిద్రంగా తయారయ్యింది. ఈరోడ్డుగుంగా తొంగిచూసిన మానవుడు లేడు.

# హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటాం

**-ములుగు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్**

**ములుగు జిల్లా ప్రభాతవార్త:**

ములుగు జిల్లా పోలీస్ ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వహిస్తూ అనుకొని విధింగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ గౌష్ ఆలయం శుక్రవారం తన స్వస్థలం అయిన వెంకటాపూర్‌లోని వారి నివాసం వద్ద ప్రసాద్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. దురదృష్టవశాత్తు ఈ ప్రమాదం జరగడం చాలా బాధాకరమని విచారాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులందరూ ధైర్యంగడా ఉండాలని, ములుగు జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ తమ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని, ప్రభుత్వం ద్వారా సంక్రమించాల్సిన అన్ని లాభాలను మంజూరు అయ్యేలా చూస్తానని, ఉద్యోగ అర్హత కలిగిన కుటుంబ సభ్యులతో ఒకరికి ఉద్యోగం లభించేలా చూస్తానని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి ములుగు భూపాలపల్లి అశోక్‌కుమార్ ఐపిఎస్, అదనపు ఎస్పీ సదానందం, ఆర్ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్ఐ హోంగార్డ్ స్వామి, వెంకటాపూర్ ఎస్ఐ తాజుద్దీన్, ఇతర పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



# నియోజకవర్గాలకు చేరిన రంజాన్ పండుగ కానుకలు

**జిల్లాకు 6500 కానుకల కేటాయింపు**

**పంపిణీకి ఏర్పాట్లు**

**ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీ**

నడిగూడెం, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)

రంజాన్ ముస్లింలకు అత్యంత పర్వదినం. ఎంతో భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకుంటారు. పర్వదినానికి ముందు నెల రోజులు ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. కఠోర దీక్షలను పాటిస్తూ నిత్యం మసీదుల్లో ప్రార్థనలు చేస్తారు. రాజకీయ పక్షాల నాయకులు, అధికారులు, స్వచ్ఛంధ సంస్థలు తదితరులు ఇఫ్తార్ విందులు ముస్లింలకు ఏర్పాటు చేస్తారు. రంజాన్ అత్యంత పవిత్రమైనందున ఈ నెలను ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించింది. దీంతో రంజాన్ మాసాన్ని పవిత్ర మాసంగా పేర్కొంటారు. క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం. ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలతో పాటు ఆధ్యాత్మిక సందేశాలు ఇస్తారు. మానవులను కష్టాల నుండి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు చరిత్ర పేర్కొంటుంది. ఆకలి అంటే ఎంత కఠినంగా ఉంటుందో స్వయంగా అనుభవిస్తేనే తెలుస్తుంది. ఈ నేపథ్యంలోనే రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు అనే సూత్రాన్ని ప్రతిపాదించారు. మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు చదువుతారు, వింటారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కూడా పండుగలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తుంది. ప్రతి సంవత్సరం అందించినట్లుగానే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం ముస్లింలకు రంజాన్ తోఫా(పండుగ కానుక) అందించేందుకు చర్యలు చేపట్టింది. సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో రంజాన్ పండుగ కానుకలు అందించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. జిల్లాలో సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఆయా నియోజవర్గ కేంద్రాలకు రంజాన్ పండుగ కానుకలను అధికారులు పంపారు. అక్కడి నుండి మండల కేంద్రాలకు పంపి ముస్లింలకు రంజాన్ తోఫా అందించనున్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు 6500 గిఫ్ట్ ప్యాక్‌లు కేటాయించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఎక్కువగా కోదాడ నియోజకవర్గానికి గిఫ్ట్ ప్యాకులు కేటాయించినట్లు సమాచారం. అంతే కాకుండా ఇఫ్తార్ విందుకు జిల్లాకు రూ. 13 లక్షలు ప్రభుత్వం విడుదల చేసింది. ముస్లిం కమిటీలు ఎక్కడైతే ప్రాంతాలను నిర్ణయిస్తారో అక్కడే ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయనున్నారు. ఇదిలా ఉండగా నిరుపేద ముస్లింలను గుర్తించేందుకు కానుకల పంపిణీకి గాను ఒక్కొక్క నియోజకవర్గానికి నోడల్ ఆఫీసర్లను నియమించారు. ఆయా నియోజకవర్గాల పరిధిలోని నిరుపేద ముస్లింలకు రంజాన్ పండుగ కానుకలు అందేలా నోడల్ ఆఫీసర్లు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ కానుకల పంపిణీలో నిరుపేదలు, ఒంటరి మహిళలు, అనాథలు, వితంతువులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మండల స్థాయిలో మండల ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా రంజాన్ కానుకలు పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ కానుకలు అందించనున్నారు. రంజాన్ పర్వదినం సమీపిస్తున్నందున ఒకటి, రెండు రోజుల్లో కానుకల పంపిణీ ప్రక్రియ పూర్తిగావించనున్నారు. ఈ మేరకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం దసరా సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరెలు, క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవులకు దుస్తులు, రంజాన్ సందర్భంగా ముస్లింలకు పండుగ కానుకలు ప్రభుత్వం అందజేస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం పర్వదినాల్లో కానుకల పంపిణీకి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నడిగూడెం, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)



మండలంలోని నారాయణపురం గ్రామంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు ప్రారంభించారు. సిరిపురం గ్రామంలో సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి ప్రారంభించారు. రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అట్లూరి నాగేందర్‌రెడ్డి, ఎంపిటిసి గార్లపాటి మాలతి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయాధికారి రాజగోపాల్‌రావు, ఎంపీవో లింగారెడ్డి, ఏపీఎం రామలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి పృధ్వీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## చోరీ వాస్తవం - సమాచారం గోప్యం

మునగాల, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలో చోరీ వాస్తవంగా జరిగినప్పటికీ సమాచారాన్ని గోప్యం చేసిన సంఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే స్థానిక సిఐ కార్యాలయం పక్కనే ఉన్నటువంటి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి తులన్నర బంగారం, సుమారు కెజిన్నర వెండి, రూ. 7 వేల నగదును అపహరించినట్లు బాధితుడు చల్లా రవీందర్ తెలిపారు. ఈ విషయమై పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ విషయమై బాధితుడు ఫిర్యాదు చేసినప్పటికీ సీఐ కార్యాలయానికి ఆనుకుని నివాసం ఉండడంతో పోలీసులకు చెడ్డ పేరు వస్తుందనే ఉద్దేశ్యంతో విషయాన్ని గోప్యంగా ఉంచినట్లు తెలుస్తుంది. గత నాలుగు నెలల క్రితం పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఇదే తరహాలో చోరీకి పాల్పడ్డారు. ఇదే క్రమంలో తిరిగి చోరీ సంభవించడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. పోలీసులకు విధిగా ఫైన్‌లు విధించడమే నిరంతర ప్రక్రియ కావడంతో వారు విధులు అనుసరించడానికి వెనుకబాటుకు గురవుతున్నారు. దీంతో గ్రామంలో నిత్యం రహదారి వెంబడే దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. అసలే వేసవి కాలం ఉక్కపోతకు ఆరుబయట, డాబాలపై రాత్రిపూట నిద్రించే వారికి ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చోరీల విషయమై పెట్రోలింగ్ నిర్వహించి చోరీల నియంత్రణకు కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

# మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నడిగూడెం, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, ఉపసర్పంచ్ నసీమా, తెల్లబెల్లి సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య, ఎమ్మార్పీఎస్ ఇంచార్జి మోష, సీపీఎం నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు మోతీలాల్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి కృ, తహసీల్దార్ నాగేశ్వరరావు, గ్రంధాలయ అధికారి సర్వయ్య తదితరులు అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆయన జయంతిని ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేయడంలో ఆయన నిర్వహించిన పాత్ర ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి డీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, మండల పరిషత్ సూపరింటెండెంట్ సయ్యద్ ఇమామ్, ఏపీవో నగేష్, శ్రీనివాస్, లెక్చరర్లు వెంకటేశ్వర్లు, వసంత, నిర్మల, నాగరాజు, ఆర్ఐ గోపాలకృష్ణ, మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. రత్నవరంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఉపసర్పంచ్ మొలుగూరి ఉపేందర్, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు శోభారాణి, పగడాల ప్రభాకర్‌రెడ్డి, నందిగామ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో అన్నదానం

మునగాల, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)



భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేపట్టిన విధానం అన్ని వర్గాల వారికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుంకరి అజయ్‌కుమార్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తొగరు రమేష్, నల్లపాటి శ్రీనివాస్, కందిబండ సత్యనారాయణ, ఉడుం కృష్ణ, యలకా నరేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఎల్‌పి రామయ్య, శ్రీను, రాజేష్, యలకా కవిత, గండు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిన నాయకులు

నడిగూడెం, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో నిర్మించిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండలం నుండి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తరలివెళ్లారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో యర్రయ్య తదితరులు దగ్గరుండి బస్సులో వారిని పంపించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను కల్పించారు. అల్పాహారంతో పాటు వాటర్ బాటిల్స్, ఫ్రూట్స్, స్నాక్స్ అధికారులు ఏర్పాటు చేశారు. ఒక్కొక్క బస్సులో 50 మంది వరకు వెళ్లారు. సూర్యాపేట జిల్లా నుండి 24 బస్సులను ఏర్పాటు చేశారు. దేశంలోనే అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్‌లో నిర్మించి ప్రారంభిస్తుండడంతో నాయకులు, ప్రజాప్రతినిధులు చూసేందుకు తరలివెళ్లారు.

## బృందావనపురంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ


నడిగూడెం, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)

మండలంలోని బృందావనపురం గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహాన్ని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆవిష్కరించారు. ప్రవాస భారతీయురాలు, సర్వేజన ఫౌండేషన్ చైర్పర్సన్ బండారు కవిత అమరేందర్‌రెడ్డి లక్ష రూపాయలు విలువ చేసే విగ్రహాన్ని అందజేయగా ఆవిష్కరించారు. అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మల్లయ్యయాదవ్ అన్నారు. దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ రేస్ ఐఐటి, మెడికల్ అకాడమీ చైర్పర్సన్ బాణాల వసంత వెంకటరెడ్డి, సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, ఎంపిటిసి గోలి సునీత, అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వసంత వెంకటరెడ్డిని సన్మానించారు.



## అంబేద్కర్‌కు నివాళులర్పించిన డీఎస్పీ

పెన్‌పహాడ్, ఏప్రిల్ 14, (ప్రభాతవార్త)



భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గండమల్ల నాగార్జున, చిత్రం వేణుగోపాల్ వర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించగా డీఎస్పీ వరిగె నాగభూషణం ముఖ్యఅతిథిగా విచ్చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా నాగు, నాయకులు అనిరెడ్డి, వెంకటరెడ్డి, గడ్డం మురహరిరెడ్డి, బొలక బొబ్బయ్య, ఇటీకల శ్రీనివాస్, చిత్రం విశ్వనాధం, బొలక లింగయ్య, చిత్రరాంజన్, షేక్ జానీ, జావీద్, తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*మునగాల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన మునగాల, చుట్టుపక్కల గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, జడ్పీటీసి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ జవహర్‌నాయక్, ప్రజా ప్రతినిధులు, నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేయడంలో ఆయన నిర్వహించిన పాత్ర ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కందిబండ సత్యనారాయణ, సుంకర అజయ్‌కుమార్, తొగరు రమేష్, కొప్పుల జైపాల్ రెడ్డి, కాసర్ల సత్యనారాయణ, ఎల్‌పి రామయ్య, కాసర్ల వెంకట్, యలకా వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇంచార్జి సర్పంచ్ కారింగుల నాగమణి సైదులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రంగస్థల కళాకారులు గుంటి పిచ్చయ్య అంబేద్కర్ వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వేమూరి సత్యనారాయణ, ఉపసర్పంచ్ అల్లి పద్మ చిన్న రామయ్య, మాజీ సర్పంచ్ పుల్లూరి వెంకటనారాయణ, మాదాసు ప్రభాకర్, పుల్లూరి కృష్ణ, చెరుపల్లి శ్రీలత, లింగయ్య, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మీసాల సాయి, వెంకటేష్, కిన్నెర హరీష్, మంద ఆదాం, కత్తి లచ్చయ్య, రామ్‌నాథ్, అశోక్, మీసాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని బరాఖత్‌గూడెంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించారు.

## అంబేద్కర్, జార్జిరెడ్డి స్ఫూర్తితో ఫాసిస్టు విధానాలపై పోరాడాలి

*కోదాడ టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జార్జిరెడ్డిల స్ఫూర్తితో ఫాసిస్టు విధానాలపై పోరాడాలని పిడిఎస్‌యు పూర్వ నాయకులు రాయపూడి చిన్ని పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక లాల్‌బంగ్లాలో అంబేద్కర్ 132వ జయంతి, జార్జిరెడ్డి 51వ వర్ధంతి కార్యక్రమాలను పిడిఎస్‌యు పూర్వ విద్యార్థి కీసర మురళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహనీయుడు అంబేద్కర్ ఉదయించిన, మరొక ఉద్యమ ధృవతార జార్జిరెడ్డి అస్తమించిన రోజు అని గుర్తు చేశారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందించిన రాజ్యాంగ హక్కులు దోపిడి ప్రభుత్వాల పాలనలో అంతంతమాత్రంగానే అమలు జరిగాయన్నారు. ఆ హక్కులను కూడా నేడు హరించివేసే పరిస్థితి దాపురించిందన్నారు. ప్రపంచాన్ని చదివిన మేధావి జార్జిరెడ్డిని అతి కిరాతకంగా హత్యగావించిన మతోన్మాద మూకలు నేడు దేశంలో పాలన సాగిస్తూ ప్రమాదానికి పథకాలు రూపొందిస్తున్నారని నిర్బంధ కాండను ప్రయోగిస్తున్నారన్నారు. ఈ తరుణంలో ప్రగతిశీల శక్తులు సంఘటితంగా అంబేద్కర్ కోరుకున్న అసమానతల అంతరాలను బాపటానికి జార్జిరెడ్డి కలలు గన్న దోపిడి వ్యవస్థను కూల్చడానికి ఐక్యంగా ముందుకు రావాల్సినటువంటి కర్తవ్యం ఉందన్నారు. పాలకులు విలువలను పాటించకుండా విగ్రహాలు పెట్టి దండలేసి దండాలు పెట్టినంత మాత్రాన ప్రయోజనం లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు మట్టారెడ్డి, రాఘవరెడ్డి, నాగిరెడ్డి, రామనర్సయ్య, కోటయ్య, మస్తాన్, భిక్షం, చందర్‌రావు, రామారావు, పెద్దస్వామి, బడుగుల సైదులు, హరికిషన్, అప్పారావు, మురళి, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## హైద్రాబాద్ వెళ్లిన నాయకులు

*చిట్యాల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశంలోనే ఎత్తైన 125 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆవిష్కరణ చేస్తున్న సందర్భంగా శుక్రవారం చిట్యాల నుండి బిఆర్ఎస్ నాయకులు హైద్రాబాద్‌కు తరలివెళ్లారు. హైద్రాబాద్‌కు వెళ్లిన వారిలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, నాయుకలు బెల్లి సత్తయ్య, సిలివేరు శేఖర్, దాసరి నరసింహ, పొన్నం లక్ష్మయ్య, రుద్రవరం యాదయ్య, జిట్టా చంద్రకాంత్, పోలేపల్లి సత్యనారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన అంబేద్కర్

*కోదాడ టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



దళితుల అభ్యున్నతికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిరంతరం కృషి చేశారని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్‌గౌడ్ పేర్కొన్నారు. కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం జర్నలిస్టులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, వివక్షతపై అంబేద్కర్ అలుపెరగని పోరాటం చేశారన్నారు. అస్థిత్వ ఉద్యమాలకు ఆయన స్ఫూర్తిప్రధాత అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పడిశాల రఘు, పూర్ణచందర్‌రావు, మరికంటి లక్ష్మణ్, తోటపల్లి నాగరాజు, నజీర్, తంగెళ్లపల్లి లక్ష్మణ్, చెరుకుపల్లి శ్రీకాంత్, మాతంగి సైదులు, గంధం వెంకటనారాయణ, చింతలపాటి సురేష్, గోపాలకృష్ణ, చీమ శేఖర్, శ్రీహరి, లక్ష్మీ నారాయణ, మాతంగి సురేష్, సత్యరాజు, కుర్ర రామారావు, బసవయ్య, శ్రీను, వీరబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టులో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాస్ నాయుడు, కార్యదర్శి సాధు శరత్‌బాబులతో పాటు పలువురు న్యాయవాదులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత న్యాయవ్యవస్థ కూడా అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపైనే ఆధారపడి నడుస్తుందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సమసమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అర్వపల్లి పవన్, నాగరాజు, దొడ్డా శ్రీధర్, చలం, సీనియర్ న్యాయవాదులు బొబ్బ కోటిరెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, చింతకుంట్ల రామిరెడ్డి, గట్ల నర్సింహారావు, ఉయ్యాల నర్సయ్య, మోష, రాజన్న, పాషా, శివకృష్ణ, శరత్‌కుమార్, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎంఎస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈవో ఎస్ఎస్‌రావులు అంబేద్కర్ జయంతి సందర్భంగా మార్కెట్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జలంధర్, బాలాజి, పంది కళ్యాణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు. బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లెబోయిన అంజియాదవ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవడంలో యువత ముందంజలో ఉండాలన్నారు. ఆయన వెంట రాజశేఖర్ నాయుడు, కత్తిమాల వెంకన్న, తోట కమలాకర్, నవీన్ యాదవ్, అల్లెబోయిన అభినవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఎంఈవో సలీం షరీఫ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*కోదాడ రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని శుక్రవారం పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి కోదాడ నియోజకవర్గ కన్వీనర్ ఒరుగంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒరుగంటి ప్రభాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, దేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు వైస్ ఎంపిపి జనపనేని జానకి కృష్ణారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శ్రీమన్నారాయణ, వేమూరి సురేష్, గౌని శ్రీనివాస్‌గౌడ్, గద్దె మురళి, టేకుమట్ల దుర్గారావు, పుల్లెందుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కూరగాయల మార్కెట్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అస్థిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రధాత అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పార సీతయ్య, పాలూరి సత్య నారాయణ, ఆవుదొడ్డి ధనమూర్తి, ఎస్ఎకె బాగ్దాద్, కౌన్సిలర్ గంధం యాదగిరి, షాబుద్దీన్, బాల్‌రెడ్డి, బాజాన్, కాంపాటి శ్రీనివాస్, సైదిబాబు, కుడుముల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. బిజెపి కార్యాలయంలో దళిత మోర్చా నాయకులు వంగాల పిచ్చయ్య అధ్యక్షతన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ మాట్లాడుతూ దేశానికి స్వతంత్ర్యం వచ్చిన నాటి నుండి దేశాన్ని పరిపాలించిన బిజెపియేతర ప్రధానులెవరూ అంబేద్కర్ త్యాగాన్ని, శ్రమను గుర్తించలేదన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాతనే మొదటిసారిగా మాజీ ప్రధాని వాజ్‌పేయి అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్‌లో ప్రతిష్టించడం జరిగిందన్నారు. తరువాత వారికి భారతరత్నను ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అక్కిరాజు యశ్వంత్, కనగాల వెంకట్రామయ్య, నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య, చలిగంటి ప్రమీల, మునగాల శ్రీనివాస్, వంగవేటి శ్రీనివాస్, కరుణ, పిడతల శంకర్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అదే విధంగా మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిటిసి శంకరశెట్టి కోటేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించడంలో ఆయన కీలకపాత్ర పోషించారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శెట్టి సురేష్, మాజీ సర్పంచ్ సుందర్‌రావు, శెట్టి విజయభాస్కర్, కాసాని వెంకటేశ్వర్లు, శెట్టి నాంచారయ్య, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంధ సేవా సంస్థ సేవలు అభినందనీయం

*కోదాడ టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంధ సేవా సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంధ సేవా సంస్థ నిర్వాహకులు వీసాల కోటయ్య ఏర్పాటు చేసిన వీల్ ఆఫ్ కైండ్‌నెస్ బండిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలోని ప్రజలు తమ ఇళల్లో నిరుపయోగంగా ఉండి ఇతరులకు అవసరపడే బట్టలు, బ్యాగులు, పుస్తకాలు తదితర వస్తువులను వృధాగా పడేయకుండా ఈ వాహనం వద్దకు తీసుకువస్తే అవసరం ఉన్న వారు వాటిని ఉపయోగించుకునే వీలుగా ఉంటుందని, ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీసాల కోటయ్య సమాజ శ్రేయస్సుకై నూతనంగా ఆలోచించి ఇటువంటి ఏర్పాటు చేయడం పట్ల ఈ సందర్భంగా ఆయన చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వామి, వెంపటి మధుసూదన్, చెవుల నాగేశ్వరరావు, వంటిపులి శ్రీనివాస్, చింతాబాబు, గంధం పాండు, సిద్దల రాంబాబు, ముస్తఫా, కెవి తదితరులు పాల్గొన్నారు.



# దళితుల అభ్యున్నతికి అంబేద్కర్ నిరంతరం కృషి

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

దళితుల అభ్యున్నతికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిరంతరం కృషి చేశారని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని 12వ వార్డులోని హౌజింగ్ బోర్డు కాలనీలో కాలనీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలనే లక్ష్యంగా అనేక ఉద్యమాలు చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. రాజ్యాంగ రూపకర్తగా, న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా అన్ని రంగాల్లో సేవ చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించి చరిత్రలో



నిలిచిపోయారని వెల్లడించారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, కాలనీవాసులు మాతంగి సుభాష్, పెరికే యాదగిరి, కొండవీటి శ్రీనివాస్‌రెడ్డి, గంటెపాక నరసయ్య, పల్లె జగాల్‌రెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, వైద్యుల సత్యనారాయణ, కంచర్ల మల్లిఖార్జున్, ఏనుగు మల్లారెడ్డి, బలరాములు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ ఆధ్వర్యంలో:**

సిపిఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో కుల వివక్షత పోరాటాన్ని కొనసాగిద్దామన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, ఎల్. శ్రావణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, గాదెపాక రమేష్, లెనిన్, పాండరీ, నేతి యాదగిరి, ముండ్ల ముత్యాలు, మదార్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభివృద్ధికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

చిన్ననాటి నుండి సామాజిక వివక్షను ఎదుర్కొన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కష్టపడి ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకుని తన చదువును, తన జీవితాన్ని పూర్తిగా అణగారిన, పేద, దళిత వర్గాల అభివృద్ధికి అంకితం చేసిన మహానుభావుడని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక మర్రిగూడ బైపాస్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహానికి జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, ఎస్పీ అపూర్వరావు, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అదనపు కలెక్టర్‌లు ఖుష్బూగుప్తా, భాస్కర్‌రావు, దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండే అనేక అవమానాలు భరించి, వివక్షను



ఎదుర్కొని ఉన్నత విద్యనభ్యసించి అనేక కష్టనష్టాల మధ్య అంచెలంచెలుగా ఎదిగిన అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించిన ఘనతను సొంతం చేసుకున్నారన్నారు. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. సీఎం కెసిఆర్ అంబేద్కర్ చేసిన సేవలను ప్రజలకు గుర్తుండిపోయేలా హైద్రాబాద్ మహా నగరంలో 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి నేడు ఆవిష్కరిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందంగా ఉందన్నారు. పట్టణంలో ఆధునికీకరణ పనుల్లో భాగంగా బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ప్రతిష్టించుకున్నామని, అలాగే అంబేద్కర్ విగ్రహాన్ని కూడా రంజాన్ పండుగ తరువాత పున:ప్రతిష్ట కార్యక్రమాన్ని జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరింపజేసి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ పండుగ వాతావరణంలో రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు చేసుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లా ప్రజలందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు బొర్రా సుధాకర్, కత్తుల జగన్, వంగూరి లక్ష్మయ్య, మనిమిద్దె సుమన్, పాలడుగు నాగార్జున, చక్రహరి రామరాజు, భీపంగి యాదయ్య, బొజ్జ వెంకన్న, వైద్యుల సత్యనారాయణ, నేలపట్ల సత్యనారాయణ, శ్రవణ్‌కుమార్, కత్తుల శ్రీనివాస్, భాషపాక హరికృష్ణ, అబ్బగోని రమేష్, అభిమన్యు శ్రీనివాస్, బొజ్జ శంకరయ్య, శ్రీనివాస్, రాధిక, అశ్విని, భాస్కర్, వెంకట్‌రెడ్డి, ధనలక్ష్మి, సంయుక్తారాణి, ప్రభావతి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నిడమనూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నిడమనూరుతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆయన జయంతిని ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేయడంలో ఆయన నిర్వహించిన పాత్ర ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొల్లం జయమ్మ, తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటి సత్యపాల్, లకుమాల మధు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కామెర్ల జానయ్య, నన్నెబోయిన సత్యనారాయణ, ఇసాక్, పాండురంగయ్య, నరేష్, భాస్కర్, వెంకట్రాములు, మేరెడ్డి వెంకటరమణ, భాస్కర్ నారాయణ, జీవన్‌రావ్, యల్లయ్య, సునీత, రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైద్రాబాద్‌లో నిర్మించిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సీఎం కెసిఆర్ ఆదేశాల మేరకు తరలివెళ్లారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

మర్రిగూడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మండలంలో ప్రభుత్వ కార్యాయాలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని



బస్టాండ్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలనే లక్ష్యంగా అనేక ఉద్యమాలు చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. రాజ్యాంగ రూపకర్తగా, న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా అన్ని రంగాల్లో సేవ చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించి చరిత్రలో నిలిచిపోయారని వెల్లడించారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పున్నా కైలాష్‌నేత, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, నాయకులు పోనుగోటి రామారావు, కుంభం శ్రీనివాసరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, యాసా అమరేందర్‌రెడ్డి, రాజేందర్‌నాయక్, సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, బిఆర్ఎస్ నాయకులు చెరుకు శ్రీరాములుగౌడ్, సిరపంగి శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైద్రాబాద్‌లో నిర్మించిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సీఎం కెసిఆర్ ఆదేశాల మేరకు తరలివెళ్లారు.

## మృతదేహంతో నిందితుడి ఇంటి ముందు ధర్నా

నిడమనూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో త్రిపురారం మండలం కొణతాలపల్లి గ్రామానికి చెందిన పెద్ది సైదులుగౌడ్(28)పై మండల పరిధిలోని వెంకన్నగూడెం గ్రామానికి చెందిన బొమ్ము శివ, అతని అనుచరులు గత మూడు నెలల క్రితం దాడి చేసి బెదిరింపులకు పాల్పడడంతోనే తన కుమారుడు మృతి చెందాడని ఆరోపిస్తూ మృతుని బంధువులు, కుటుంబ సభ్యులు శుక్రవారం సైదులు మృతదేహాన్ని శివ ఇంట్లో ఉంచి ధర్నాకు దిగారు. వివరాల్లోకి వెళితే సైదులుగౌడ్ నిడమనూరులోని ఒక ప్రైవేట్ పాఠశాల బస్సు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో వెంకన్నగూడెం గ్రామానికి చెందిన శివ తన భార్యతో అక్రమ సంబంధం నడుపుతున్నాడనే అనుమానంతో గత మూడు నెలల క్రితం సైదులును వెంకన్నగూడెం గ్రామంలో తన అనుచరులతో కలిసి దాడి చేశారు. తిరిగి ఇటీవల కాలంలో సైదులును బెదిరింపులకు గురి చేయడంతో భయాందోళన చెందాడన్నారు. ఈ క్రమంలో గత మూడు రోజుల క్రితం హాస్పిటల్‌లో చేరిన సైదులు కుటుంబ సభ్యులు, బంధువులకు గతంలో జరిగిన విషయాన్ని వివరించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి ఆయన మృతి చెందాడు. దీంతో కోపోద్రిక్తులైన బంధువులు, కుటుంబ సభ్యులు సైదులుగౌడ్ మృతదేహాన్ని శివ ఇంటిలో ఉంచి ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శోభన్‌బాబు తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. భాదిత కుటుంబానికి తగు న్యాయం చేస్తామని విచారణ చేపట్టి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మృతుని తండ్రి రాజయ్య ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ శోభన్‌బాబు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

కనగల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



మండల కేంద్రంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలనే లక్ష్యంగా అనేక ఉద్యమాలు చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. రాజ్యాంగ రూపకర్తగా, న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా అన్ని రంగాల్లో సేవ చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించి చరిత్రలో నిలిచిపోయారని వెల్లడించారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎసీ ృ మండల అధ్యక్షుడు కొండ నరేందర్, వార్డు సభ్యులు కొండా శ్రవణ్, పెరిక గిరి, పెరిక సుధాకర్, పెరిక మహేందర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా దోరేపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి సంధ్య, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పట్టణంలోని మర్రిగూడ బైపాస్ వద్ద బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు గొప్పవన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద భారత రాజ్యాంగాన్ని రాసి రిజర్వేషన్లు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మనిమిద్దె సుమన్, జడ్పీటీసి వంగూరి లక్ష్మయ్య, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన

*తిరుమలగిరి 14 ప్రభాతవార్త*



డా. బి. ఆర్. అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను తిరుమలగిరి మున్సిపాల్టీ 9వ వార్డు నందాపురంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహా నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఆర్ఎస్ మండల నాయకులు కనెనబోయిన లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని సిఎం కెసిఆర్ ఆవిష్కరించడంపై సంతోషం వ్యక్తం చేశారు. జై భీమ్ యూత్ అధ్యక్షులు కొమ్ము ప్రవీణ్ మాట్లాడుతూ దేశంలో అణగారిన పీడిత బలహీన వర్గానికి ప్రజాస్వామ్యాన్ని కోరుకునే శక్తులకు దేశం ఆరోగ్యమైన సూత్రాల మీద నడవాలని ఆకాంక్షించే వారికి అంబేద్కర్ ఆశయాలను సాధించడం చాలా అవసరమన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒకరు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య యాకుబ్, ఎర్ర నర్సయ్య, డైరెక్టర్ అవిలయ్య, మల్లయ్య, సోంమల్లు, సోమన్న, లింగన్న, మల్లేష్, మణికొండ, సోమయ్య, యాదగిరి, లచ్చయ్య, భిక్షం, శేఖర్, యూత్ నాయకులు శోభన్, ప్రశాంత్, నవీన్, మధు, రవిందర్, శ్రీకాంత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి పాలిటెక్నిక్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ


*తిరుమలగిరి 14 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సృజన టెక్ ఫెస్ట్ 2022-23 పోటీలలో తిరుమలగిరి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతి పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ రవిందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం సాంకేతిక విద్యార్థులు రాష్ట్రస్థాయి నిర్వహించే పోటీలలో కళాశాలకు చెందిన మెకానిక్ విద్యార్థులు తయారు చేసిన సోలార్, గ్యాస్ కటింగ్ యంత్రం మల్టీ పర్పస్‌కు ప్రథమ బహుమతి వచ్చిందని సికింద్రాబాద్ పాలిటెక్నిక్‌లో గల ఎస్‌బిటిఈటి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో సాంకేతిక విద్యా అధికారులు పుల్లయ్య, ఆర్‌జెడి శ్రీనాథ్, సెక్రటరీ తిరుమలగిరి ప్రిన్సిపల్ రవిందర్ విద్యార్థులకు పవన్‌కుమార్, జయచంద్ర, అఖిల్, వినయ్‌లకు 25000 నగదు బహుమతి మరియు విద్యార్థుల గైడ్ మల్లయ్య, లెక్చరర్లకు 5000 బహుమతి ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

*తిరుమలగిరి 14 ప్రభాతవార్త*



132వ అంబేద్కర్ జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, జడ్పిటిసి దూపటి అంజలి, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, పిఎసిఎస్ చైర్మెన్ చంద్రశేఖర్, శోభన్‌బాబు, తహసీల్దార్ రమణరెడ్డి, ఎంపిడిఓ ఉమేష్‌చారి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, ఎంపిఓ మారయ్య, తునికిపాటి రాంబాబు, నరోత్తంరెడ్డి, కౌన్సిలర్ సరిత, శ్రీలత, అనసూయ, కందుకూరి లక్ష్మయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

*శాలిగౌరారం 14 ప్రభాతవార్త*

శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం క్లబ్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత బి. ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బుడిగె శ్రీనివాసులు, దునుక వెంకన్న, క్లబ్ సభ్యులు చామల మహేందర్‌రెడ్డి, గుండ్ల రాంమూర్తి, డెంకల సత్యనారాయణ, చిర్రబోయిన శ్రీనివాస్, బల్లెం ప్రణయ్ తరంగ్, చిత్తలూరి శ్రీనివాస్, వడ్లకొండ భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి



*తిరుమలగిరి 14 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నవ భారత నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం, వివిధ స్వచ్ఛల సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించి పేదల బతుకులు మార్పు రావడానికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి ఉమ్మడి నల్గొండ ఇన్‌చార్జి కందుకూరి సోమయ్య, బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య, సామాజిక తెలంగాణ అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య, పత్తెపురం యాదగిరి, శ్రీనివాస్‌నాయక్, రాంప్రభు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రన్ గౌడ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

**మండల పరిషత్ కార్యాలయంలో :**

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బొడ్డు సుజాత, ఎంపిడిఓ ఉమేష్‌చారి, ఎంపిఓ మారయ్య, ప్రతాప్, దామోదర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**తహసీల్దార్ కార్యాలయంలో :**

తహసీల్దార్ కార్యాలయంలో తమసీల్దార్ రమణరెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పోలీస్ స్టేషన్‌లో :**

స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శివకుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపాల్టీ కార్యాలయంలో :**

తిరుమలగిరి మున్సిపాల్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపల్ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, కౌన్సిలర్లు బత్తుల శ్రీనివాస్, ప్రియలత రాముగౌడ్, సరిత, శ్రీలత, జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**తొండ గ్రామంలో :**

బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

**తాటిపాముల గ్రామంలో :**

తాటిపాముల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*శాలిగౌరారం 14 ప్రభాతవార్త*

వాడవాడలా భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీల ఆవరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పలువురు నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు బిసి విద్యార్థి సంఘం తరపున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామిగౌడ్ మాట్లాడుతూ బిసి, ఎస్సీ, ఎస్టీ మరియు మైనార్టీ వర్గాల ప్రజలందరు అంబేద్కర్ స్పూర్తితో పనిచేసి రాజ్యాధికారం సాధించాలని అదేవిధంగా దేశ ప్రజలందరికి రాజ్యాంగ ఫలాలు జనాభా ధమాషా ప్రకారం దక్కాలని విద్యా, ఉద్యోగ, ఆర్థిక మరియు రాజకీయ రంగంలో కూడా రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ తాళ్లూరు మురళి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మెన్ గుజిలాల్ శేఖర్‌బాబుగౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, శాలిగౌరారం గ్రామ సర్పంచ్ బట్ట హరిత వీరబాబు, చింత ధనుంజయ్, సురేష్, శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, రమేష్, సాయితేజ, మహేష్, ఉపేందర్, అశోక్, సన్ని, శేఖర్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల వేధింపులతో ఆత్మహత్యాయత్నం

### కొడుకు చేసిన అప్పులకు తల్లిదండ్రులపై వేధింపులు

### దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్య ప్రయత్నం



*తిరుమలగిరి 14 ప్రభాతవార్త*

అప్పు ఇచ్చిన వ్యక్తులు అప్పు చెల్లించాలని 30 మందితో వచ్చి వేధించడంతో మనస్తాపానికి చెంది ఎడ్ల వెంకన్న దంపతులు తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బాధితుడు ఎడ్ల వెంకన్న అతడి భార్య రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం తమ కుమారుడు సాయికుమార్ శ్రీను అనే వ్యక్తి వద్ద 70 వేల రూపాయలు అప్పుగా తీసుకున్నారని వాటికి నెలకు 30 రూపాయల వడ్డీతో సంవత్సరానికి 3 లక్షలు అయిందని నెలనెల వడ్డీ చెల్లించాలని తన కుమారున్ని వేధించడంతో చేసేదేమి లేక ఎక్కడికో వెళ్లిపోయాడని తెలిపారు. మీ కుమారుడు తీసుకున్న అప్పును వడ్డీతో సహా చెల్లించాలని నెల రోజుల నుండి అప్పు ఇచ్చిన వ్యక్తి శ్రీను తమ ఇంటికి వచ్చి 30 మందితో వచ్చి వేధిస్తున్నారని ఆయన తెలిపారు. శుక్రవారం మరల 30 మందితో ఇంటి మీదకు వచ్చి నానా బూతులు తిట్టి డబ్బులు చెల్లించాలని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపారు. అప్పు ఇచ్చిన వ్యక్తి శ్రీను అభిరుచి ఫాస్టుఫుడ్ సెంటర్‌లో పని చేస్తుండడంతో షాపు వద్దకు వెళ్లి మేము ఇద్దరం ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారని తెలిపారు. చుట్టు ప్రక్కల వాళ్లు వచ్చి నీళ్లు పోసి ఆత్మహత్య ప్రయత్నాన్నిఆపారని తెలిపారు. పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సిలింగ్ ఇప్పించి పంపారని అన్నారు. వేధించిన వారిపై కేసు నమోదు చేస్తామని వారు తెలిపారు.

## క్రీడలతో మానసికోల్లాసం

*శాలిగౌరారం 14 ప్రభాతవార్త*

క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని తుంగతుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ వడ్డేపల్లి రవి అన్నారు. శుక్రవారం అడ్లూరు గ్రామంలో మండలస్థాయి వాలీబాల్ క్రీడోత్సవాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసి క్రీడలను ప్రారంభించారు. అంతకుముందు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్లూరు గ్రామశాఖ అధ్యక్షులు భూపతి అంజయ్యగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, ఆకారం సర్పంచ్ కందాల సమరంరెడ్డి, ఎంపిటిసిలు నక్క శంకరమ్మ మల్లేష్, నోముల జనార్ధన్, సీనియర్ నాయకులు బండపల్లి కొమురయ్య, వెంకటయ్య, ఓబిసి జిల్లా నాయకులు నిమ్మల కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లకొండ పరమేష్, ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు పెరమాండ్ల నరేష్, అధికార ప్రతినిధి బోడ విజయ్, మండల సహాయ కార్యదర్శి నిమ్మల కృష్ణ, ఎస్సీ విభాగం మండల నాయకులు బోడ దానయ్య, అడ్లూరు గ్రామ కంటెస్టెడ్ ఎంపిటిసి గరిగంటి శంకర్, అడ్లూరు వార్డు సభ్యులు మిర్యాల భాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు నిమ్మనగోటి నరేష్, ఐతగోని శ్రవణ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలివెళ్లిన నాయకులు


అర్వపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ ఎదురుగా ఎన్టీఆర్ పార్కు పక్కన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్న సందర్భంగా శుక్రవారం మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా విగ్రహావిష్కరణకు బయలుదేరుతున్న బస్సును ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్, రైతుబంధు కోఆర్డినేటర్ ఎర్ర నర్సయ్య, తాసిల్దార్ యాదగిరి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జలందర్‌రావు, నరసింహారాజు, ఆర్ఐ కరుణాకర్, ఉపేందర్‌రావు, బీఆర్ఎస్ మండల నాయకులు పంది యుగందర్, జిల్లా కిరణ్, బైరిక శ్రీను, కోరం శ్రీకాంత్, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహానీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్

అర్వపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా బారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహానీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మి నర్సయ్యయాదవ్, జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్, రైతుబంధు కోఆర్డినేటర్ జలందర్‌రావు, నరసింహారాజు, ఆర్ఐ కరుణాకర్, ఉపేందర్ రావు, పంచాయితీ కార్యదర్శులు, వీఆర్ఓలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

పెన్‌పహాడ్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాచారం గ్రామంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రబుత్వం రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తుందని అన్నారు. అంతకుముందు అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోల్లక సైదమ్మ, బొబ్బయ్య, ఎంపిటీసీ దరావత్ నాగునాయక్, మండల కోఆప్షన్ సబ్యులు షేక్ రఫీ, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ అజయ్‌నాయక్, ఏఓ కృష్ణ, సందీప్, ఏపీఓ రవి, మండల సమైక్య అధ్యక్షురాల ఉట్కూరు మంజుల కార్యదర్శి బానోతు నాగమ్మ, సీసీలు ఐయిత బోయిన చెన్నయ్య, జెర్రిపోతుల సైదులు, సీఆర్పి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహావిష్కరణకు తరలివెళ్లిన నాయకులు

పెన్‌పహాడ్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బాబా సాహెబ్ పాల్కే అవార్డు గ్రహీత, రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ 132 జయంతి సందర్భంగా హైదరాబాద్ హుస్సేన్ సాగర్ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభిస్తుండగా మండలంలోని బీఆర్ఎస్ నాయకులు మండలంలోని వివిధ గ్రామాల నుండి బస్సుల్లో తరలివెల్లారు. ఈ సందర్భంలోగా నాయకులు తరలివెళ్తున్న బస్సును ఎంపీపీ నెమ్మాది బిక్షం, పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగందర్ జండా ఊపి ప్రారంభించారు. తరలివెళ్లిన వారిలో నాయకులు గుగ్గిల్ల సోమయ్య, వొగ్గు గోపి, మామిడి పరందాములు, నగేష్, గుడేపురి రవి, మామిఇ నాగయ్య, లక్కపాక నర్సయ్య, రణపంగ సైదులు, రణపంగ నర్సయ్య, కట్టెల విజయ్‌కుమార్, మీసాల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పాలన: ఎంపీపీ

తుంగతుర్తి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:

అంబేద్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని ఎంపీపీ గుండ గాని కవితరాములుగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.



అంబేద్కర్ అతిపెద్ద ప్రజా స్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రాసి బడుగు, బలహీన వర్గాల వారికి విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ప్రసాదించిన ఘనత అంబేద్కర్‌కే దక్కిందన్నారు. అనంతరం హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించనున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభకు వెళ్తున్న దళిత ప్రజాప్రతినిధుల బస్సును జెండాను ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ బీంసింగ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు తాటికొండ సీతయ్య, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్ నాయకులు గోపగాని శ్రీనివాస్‌గౌడ్, రమేష్‌గౌడ్, సంతోష్, బత్తుల జలందర్, శ్రీనివాస్, వెంకన్న, తడకమల్ల రవికుమార్, పరమేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

## ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

నూతనకల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన బానోత్ సామ్య ఇటీవల మృతి చెందగా తెలంగాణ ఉద్యమకారుడు ఆరాద్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ శుక్రవారం మృతుడు సామ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా 5 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలమర్రి అశోక్, పాండవుల లింగయ్య, బానోత్ శంకర్, ఎల్లయ్య, రమేష్, మహేష్, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

పెన్‌పహాడ్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఎంపీపీ నెమ్మాది బిక్షం, తహాశీల్దార్ శేషగిరిరావు, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా



ప్రధాన కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహా ప్రతిష్ట కమిటీ, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఒగ్గు సోమన్న, దాసరి శ్రీనివాస్, కత్తి రవీందర్, గద్దల వెంకన్న, చలిగంటి పుల్లారావు విగ్రహానికి పూలమాల వేసి నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు దొంగరి యుగేందర్, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్‌పీటీసీ కందాల దామోదర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తేమశాతం కలిగిన ధాన్యాన్ని వెంట వెంటనే కాంటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, సర్పంచ్ చూడి లింగారెడ్డి, కొంపెల్లి రామ్‌రెడ్డి, తహాశీల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీఓ ఇందిరా, ఏపీఎం కరుణాకర్, ఏపీఓ శ్రీరాములు, మండల వ్యవసాయ అధికారి మురళి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టు మాస్టర్‌పై విచారణ చేపట్టిన డివిజన్ అధికారులు

పెన్‌పహాడ్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన పోస్ట్ మాస్టర్ సాంబయ్యపై ఉపాది హామీ, ఆసరా పించన్ల చెల్లింపులో ఇటీవల వచ్చిన ఆరోపణపై పోస్టల్ సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ గౌని సురేష్ స్థానిక పోస్ట్ ఆఫీస్ పరిధిలోని గ్రామాలైన నాగులపాటి అన్నారం, నారాయణగూడెం, నాగులపహాడ్ గ్రామాల్లో శుక్రవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టఆఫీస్ పరిధిలోని గ్రామాల్లో పోస్టల్ ఖాతాదారులను కొంతమందిని విచారణ చేశామని, మరికొంత మందిని కూడా విచారించి నివేదికను ఉన్నతాదికారులకు అందజేస్తామని వేదిక ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ మెయిల్ వర్షల్లువి, అప్పలయ్య, ఆంజనేయులు , ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం, ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మి నర్సయ్య యాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌లు కోరారు. శుక్రవారం మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెం, బొల్లంపల్లి, అర్వపల్లి, కాసర్లపాడ్, పర్సాయపల్లి గ్రామాలల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మి నర్సయ్య యాదవ్, జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మద్దతు దర లభబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్, తాసిల్దార్ యాదగిరిరెడ్డి, ఏపీఎం మల్లేష్, ఆయా గ్రామాల సర్పంచులు కుంబం ఉషారాణి నాగరాజు, బైరబోయిన సునీత రామలింగయ్య, దబ్బేటి జ్యోతి, పుష్పాల శేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## పూలమాలలు వేసి నివాళులర్పించిన నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

చిన్ననాటి నుండి సామాజిక వివక్షను ఎదుర్కొన్న డా. బిఆర్ అంబేద్కర్ కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకొని తన చదువులను తన జీవితాన్ని పూర్తిగా అణగారిన పేద, దళిత వర్గాల అభివృద్ధికై అంకితం చేశారని నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. డా. బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం నల్లగొండ పట్టణం మర్రిగూడ బైపాస్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహానికి జెడ్పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి, ఎస్.పి అపూర్వ రావు, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా, భాస్కర్‌రావు, దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్‌చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి నుండే అనేక అవమానాలు భరించి, వివక్షను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి అనేక కష్టనష్టాల మధ్య అంచలంచెలుగా ఎదిగిన డా. బిఆర్ అంబేద్కర్ మన భారత రాజ్యాంగాన్ని రచించిన ఘనత డా.



బిఆర్ అంబేద్కర్ మన భారత రాజ్యాంగాన్ని రచించిన ఘనత అంబేద్కర్ సొంత చేసుకున్నారు. ఆయన జీవితం మనందరికి స్ఫూర్తి దాయకమని గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు డా. బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలను ప్రజలకు గుర్తుండి పోయేలా హైదరాబాద్ మహానగరంలో 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ అందుకు నాకు మహదానందంగా ఉందని ఆయన అన్నారు. నల్లగొండ పట్టణంలో ఆధునీకరణ పనులలో భాగంగా బాబు జగ్‌జీవన్‌రామ్ విగ్రహాన్ని ప్రతిష్టించు కున్నామని అలాగే అంబేద్కర్ విగ్రహాన్ని కూడా రంజాన్ పండుగ తర్వాత పునప్రతిష్ట కార్యక్రమాన్ని జిల్లా మంత్రివర్యులు జి. జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా నిర్వహించి, సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ పండుగ వాతావరణంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు అంబేద్కర్



జయంతి కార్యక్రమాలు చేసుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లా ప్రజలందరికి అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి అపూర్వరావు అధనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా, భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వివిధ కులాల సంఘాల నాయకులు బొర్ర సుధాకర్, కత్తుల జగన్, వంగూరి లక్ష్మయ్య, మనిమద్దే సుమన్, పాలడుగు నాగార్జున, చక్రహరి రామరాజు, బీపంగి యాదయ్య, బొజ్జ వెంకన్న, వైద్యుల సత్యనారాయణ, నేలపట్ల సత్యనారాయణ, శ్రవణ్‌కుమార్, కత్తుల శ్రీనివాస్, భాషపాక హరికృష్ణ, అబ్బగోని రమేష్, అభిమన్యు శ్రీనివాస్, బొజ్జ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:*



అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని డా.బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనా విధానాలే దేశానికి శ్రేయస్కరమని బావించటం వల్లే తెలంగాణ ప్రభుత్వం ఆ మహానియుడికి 125అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని నిర్మించిందని అన్నారు. దేశంలో 125 అడుగుల అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించిన సిఎం కేసిఆర్ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు రూపం కేసిఆర్ అని ఆయన అన్నారు. భవిష్యత్తు తరాలకు బాబాసాహేబ్ మహోన్నత్వాన్ని చాటేలా ఏర్పాటు ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర సెక్రటేరియేట్‌కు పేరు చరిత్రకు సజీవ సాక్ష్యం అని ఆయన అన్నారు. నేడు దళిత బంధు పథకంతో దళితులు ఆర్థికాభివృద్ధి సాధించి తద్వారా సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. బిఆర్‌ఎస్‌తోనే దళితుల అభ్యున్నతి సాధ్యమని అని ఆయన అన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో తెలంగాణ దళిత బంధు పథకం అమలు చేయడం జరిగిందని అని అయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బడుగుబలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని ఆయన చెప్పారు. డా. బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కృషి చేస్తున్నారని తెలిపారు.

# నల్లగొండ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:*



నల్లగొండ పట్టణంలో మర్రిగూడ బైపాస్ రోడ్డు వద్ద గల విగ్రహం వద్ద యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ముక్కెర శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర్య భారతావనిని ప్రజాస్వామ్యం పునాదులపై నిలబెట్టి సాంఘిక, ఆర్థిక, రాజకీయ స్వేచ్ఛను ప్రసాదించిన మహానీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి చింతగిరి చైతన్య, తెలంగాన యూత్ కాంగ్రెస్ స్టేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గండమాళ్ళ మనోహర్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పెరిక సంపత్ కుమార్, గోపాల్, నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు అంబేద్కర్

## అంబేద్కర్ జయంతి 132 వేడుకలో తెలంగాణ రాష్ట్ర మాజీ శాసనమండలి డిప్యూటి చైర్మన్ నేతి విద్యాసాగర్, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:*

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132 జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న వారి విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర మాజీ శాసనమండలి డిప్యూటి చైర్మన్ నేతి విద్యాసాగర్, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంపూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని అంబేద్కర్ ఆలోచనా విధానాలే దేశానికి శ్రేయస్కరమని భావించటం వల్లే తెలంగాణ ప్రభుత్వం ఆ మహనీయుడికి 125 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని నిర్మించిందని అన్నారు. దేశంలో 125 అడుగుల అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించిన సిఎం కేసిఆర్ అని ఆయన అన్నారు. దళిత కుటుంబాల్లో



సరికొత్త కాంతులు వేలగడం జరిగిందని ఆయన అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు రూపం కేసిఆర్ అని ఆయన అన్నారు. తాజ్‌మహాల్, చార్మినార్‌కు దీటుగా 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తు తరాలకు బాబాసాహెబ్ మహోన్నత్వాన్ని చాటేలా ఏర్పాటు అని ఆయన గుర్తు చేశారు. తెలంగాన రాష్ట్రంలో ప్రజలు ఏమైతే కోరుకున్నారో అవన్నీ ముఖ్య మంత్రి కేసిఆర్ సాకారం చేస్తున్నారని అన్నారు. నేడు దళిత బంధు పథకంతో దళితులు ఆర్థికాభివృద్ధి సాధించి తద్వారా సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీచైర్మన్ పూజర్ల శంభయ్య, కట్టంగూర్ మండల యంపిపి జెల్లా ముత్తిలింగం, స్థానిక కౌన్సిలర్లు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్

## జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి


*తిప్పర్తి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :*

అంబేద్కర్ జయంతి సందర్భంగా తిప్పర్తి మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బగుడు బలహీన వర్గాలకు విద్య అంత సులువు కాని సమయంలో, చదువుల్లో విశేష ప్రతిభ కనబరచి విదేశాలలో ఉన్నత విద్యాభ్యాసం చేసిన అపర మేధావి అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన అంబేద్కర్ ఆర్థిక శాస్త్రం, న్యాయశాస్త్రం మరియు లిటరేచర్‌తో పాటు వివిధ సబ్జెక్టులలో పిహెచ్‌డిలు పూర్తి చేశారు. దేశం కోసం, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసి మహాపరుషుడు. ప్రపంచలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం గుర్తింపు పొందడానికి కారణం భారత రాజ్యాంగాన్ని రచించిన ప్రముఖులతోపాటు అంబేద్కర్ పోషించిన ముఖ్యపాత్ర కారణం కుల, మత ప్రాంత, భాష, లింగ బేధాలకు అతీతంగా దేశ ప్రజలందరూ సమాన హక్కులు అనుభవించే విధంగా అద్భుతమైన రాజ్యాంగాన్ని మన దేశానికి ప్రసాదించారు బాబాసాహేబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుబావునికి నివాళులు అర్పించడానికి పరిమితం కాకుండా, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి. అంబేద్కర్ కేవలం బడుగుబలహీన వర్గాలకే పరిమితం కాదు. తన జీవితాన్ని త్యాగం చేసి మన దేశాన్ని ఉన్నతమైన స్థానంలో నిలిపిన అపరమేధావి అంబేద్కర్ అందరివారు అన్నారు. ఈకార్యక్రమంలో బద్దం సుదీర్, తిప్పర్తి ఎంపిటిసి 1 పల్లెఎల్లయ్య, రాజుపేట ఎంపిటిసి బత్తిని మట్టయ్యగౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఊట్కూరి రాజు, ఆదిముల ప్రశాంత్, సురేష్ ఊదరి నవీన్, ఏపూరి ఆనంద్, పల్లపు వెంకన్న, విజ్ఞాన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# బిజిఆర్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*నకిరేకల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:*



అంబేద్కర్ విగ్రహానికి బిజిఆర్ సైన్యం మరియు అఖిలపక్షం నాయకులందరు కలిసి పూల మాలవేసి అనంతరం అంబే ద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. సగటు వ్యక్తి నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నాడు అంటే అది కేవలం ఆ మహనీయుడు రాసిన రాజ్యాంగ పుణ్యమేనని అంబేద్కర్ సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల శ్రీను, వార్డు సభ్యులు పెరుమాళ్ళనాగయ్య, ఎస్సీ సెల్ మండలనాయకులు బొల్లేద్దు లక్ష్మయ్య, బచ్చుపల్లి రామలింగారావు, పైళ్ళ లింగయ్య, సందినేని కిషన్‌రావు, మర్రి బక్కయ్య, బచ్చుపల్లి వెంకట్‌రావు, బచ్చుపల్లి లక్ష్మయ్య, బచ్చుపల్లి పాండురంగారావు, కందికంటి నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

చౌటుప్పల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

నేటి యువతరానికి డా॥బాబా సాహేబ్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల వ్యాప్తంగా బిఆర్. అంబేద్కర్ 132వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సంఘం ఆద్వర్యంలో వలిగొండ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.



అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడి , కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బాబా షరీఫ్, బిఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కాటి నిరంజన్, ఢిల్లీ మాదవరెడ్డి, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, అంబేద్కర్ సంఘం నాయకులు బోదుల నరసింహా, ఊదరి యాదయ్య, ఆరుట్ల యాదయ్య, బోదుల భిక్షపతి, బోదుల శేఖర్, లింగస్వామి, పుర్రు శంకర్, ఊదరి నరేష్, స్వామినాథం, చింతల సాయిలు, పస్తం గంగారాములు, బోదుల స్వామి, శ్యామ్, సాయికిరణ్, బోదుల గణేష్, శివ, ఆరుట్ల కిరణ్, విగ్నేష్, చరణ్, టిల్లు, జీవన్, మల్లేశం, కాకి సుందరయ్య తదితరులున్నారు.

అదే విధంగా ఆర్డిఓ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి ఆర్డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో చౌటుప్పల్ తహాశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి, డిటి నాగేశ్వర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ ఉప్పు రాజేష్, కార్యాలయ సిబ్బంది తదితరలుఆన్నరు. లింగోజిగూడెం స్టేజి వద్ద జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో బిజెపి నాయకులు రామనగోని శంకర్, ఊడుగు వెంకటేశం, పిలాల బుచ్చయ్య, దానోజు భిక్షమాచారి ఊదరి రంగయ్య, కడారి ఐలయ్య, రిక్కల సుధాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, పంతంగి సర్పంచు బాతరాజు సత్యం, ఖైతాపురం సర్పంచు యాదగిరి, ఉప సర్పంచు బోయ లింగస్వామి, మంజులారెడ్డి, బోయ అంబేద్కర్, మునగాల తిరుపతిరెడ్డి, పెద్దిటి చంద్రారెడ్డి, ఎర్రగోని లింగస్వామి, పద్మ, దాసు, దుర్గయ్య తదితరులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అదే విధంగా రాజీవ్ స్మారక భవన్‌లో, వలిగొండ క్రాస్ రోడ్డులో నిర్వహించిన వేడుకల్లో టి.పిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నిర్సంహాగౌడ్‌లతో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెష్ శ్రేణులు పాల్గొన్నాయి. అదే విధంగా శాఖా గ్రంధాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో గ్రంధాలయ చైర్మన్ ఊడుగు మల్లేశం, మున్సిల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, గ్రంధాలయ సభ్యులు బొబ్బిళ్ల శ్రీనివాస్, దొడ్డి గణేష్, కృష్ణ, అనిత, కొయ్యడ సైదులు, దండ అరుణ్‌కుమార్, కాంశెట్టి భాస్కర్, ఊడుగు రమేష్, మునుకుంట్ల సత్యనారాయణ తదితరులున్నారు. అదే విధంగా సింగిల్‌విండోలో నిర్వహించిన జయంతి వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సిఇఓ ఎరుకల రమేష్‌గౌడ్, వైస్ చైర్మన్ చెన్నగోని



అంజయ్యగౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి, సుర్కంటి రాంరెడ్డి, మల్లేశం, సుందర్, శంకర్‌రెడ్డి తదితరులున్నారు.

తంగడపల్లిలోలో..

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్. అంబేద్కర్, జగీజవన్‌రావుల విగ్రహాలను శుక్రవారం ఆవిష్కరించారు. వారి విగ్రహాలకు పూలమలాలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మ వెంకటయ్య, మాజీ సర్పంచు ఊదరి సుశీల, ధైద జగన్మోహన్‌రెడ్డి,



దయాకరాచారి, ఊదరి యాదయ్య, గ్యార కిష్టయ్య, కొమ్ము యాదయ్య, అంతటి విజయ బాలరాజు, బాబురావు, నర్సింహా, వెంకన్న, బొజ్జ బుచ్చయ్య, ఆవుల రేణుక గణేష్, ఆలె చిరంజీవి, ఉపేందర్, రాజు, లింగస్వామి, మహేందర్ తదితరులున్నారు.

# సిపిఐ పాదయాత్రను జయప్రదం చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



మునుగోడు నియోజకర్గంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల సాధన కోసం సిపిఐ ఆద్వర్యంలో ఏప్రిల్ 20వ తేదీన చౌటుప్పల్‌లో ప్రారంభమయ్యే పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం నారాయణపురంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాల్లో సరైన వాటా తేల్చకుండా ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చుతున్నార్నారు. సిపిఐ చేపట్టే పాదయాత్రకు పార్టీలకు అతీతంగా సంఘీభావం తెలిపి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గాలయ్య, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, పొట్ట శంకరయ్య, సంజీవ, యాదయ్య, నర్సింహా, సత్యం, కురుమిద్దె కళమ్మ, ముత్యాల అంజయ్య, బైకని రాజు తదితరులున్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

బీబీనగర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



బీబీనగర్ మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా డా॥బాబా సాహేబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోలి ప్రణిత పింగల్‌రెడ్డి, ఎస్ఐ సైదులు, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్‌రెడ్డి, రాచమల్ల శ్రీనివాస్, జక్కి నాగేష్, సిల్వేరు మహేష్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అదే విధంగా తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ అశోక్‌రెడ్డి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కొండమడగులో నిర్వహించిన వేడుకలోల వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, కార్యదర్శి అలివేలు, చిన్నగ్ల నరేందర్, చింతల సుదర్శన్‌రెడ్డి, అశోక్‌లు పాల్గొన్నారు. రాయరావుపేట గ్రామంలో జరిగిన జయంతి వేడుకల్లో ఎంపిపి యర్కల సుదాకర్‌గౌడ్, సర్పంచు బొర్ర సంతోష రమేష్‌లు పాల్గొన్నారు. ముద్దుంపల్లిలో నిర్వహించిన వేడుకలోల ఎంపిటిసి జిట్టా రజిత, సర్పంచు ధనమ్మ, ఉప సర్పంచు శెట్టి నరేష్, బండారు బాలక్రిష్ణలు పాల్గొనానరు. వికలాంగుల సాధన సమితి ఆద్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆ సంఘం రాష్ట్ర అద్యక్షులు గుత్తికొండ కిరణ్, జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు, బండ జగన్, మెరుగు శివకృష్ణ తదితరులున్నారు.

# కెవిఎస్ ట్రస్టు ఆద్వర్యంలో బియ్యం, నిత్యవస సరుకుల పంపిణీ

చౌటుప్పల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

బిఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కెవిఎస్ ట్రస్టు ఆద్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన దాసరి ప్రవీణ్ కుటుంబ సభ్యులకు దాతల సహకారాంతో సమకూర్చిన బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాలయలను ట్రస్టు చైర్మన్ కొండమడుగు శ్రావణ్‌కుమార్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ విజయ్ మోహన్, మాజీ సర్పంచు దయాకరాచారి, జిట్ట కృష్ణ, లక్ష్మణ్, పందుల ప్రగతి, చికూరి ఉదయ్, చక్రి, శ్రీకాంత్, లింగస్వామి, ముత్యాలు, అస్లాం, రాజు, గణేష్, వెంకటేశం, శ్రీను, శివ తదితరులున్నారు.

# చల్లమల్ల కృష్ణారెడ్డి ఆద్యంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

చౌటుప్పల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని టి.పిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు. ధర్మోజిగూడెంకు చెందిన వార్డు సభ్యులు, లారీ అసోసియేషన్ అద్యక్షులు ఏనుగు రవీందర్‌రెడ్డి ఆయన సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువా వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవీందర్‌రెడ్డి సొంత గూటికి రావడం శుభ పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, మండల నాయకులు తిరుపతి రవీందర్, బత్తుల శ్రీహరి, కొంతం భాస్కర్‌రెడ్డి, చీరిక అంజిరెడ్డి, రాచకొండ భార్గవ్, నల్లబోతు నారాయణ, ఊదరి శ్రీనివాస్, కొంతం జంగారెడ్డి, భాస్కర్, కిష్టయ్య, నర్సిహా, శంకర్, పోచయ్య, స్వామి, రవి, డాకోజు సతీస్, శ్రీకాంత్, శివ, శేఖర్, సాయితేజ, కిరణ్, మధు, వేణు, సురేష్ తదితరులున్నారు.

# చౌటుప్పల్‌లో రేషన్ బియ్యం పట్టివేత

చౌటుప్పల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లో శుక్రవారం తెల్లవారు జామున ప్రజా పంపిణీకి చెందిన రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. పక్కా సమాచారంతో మున్సిపాలిటీలోని లక్కారం స్టేజి సమీపంలో ఎస్ఎంఆర్ గార్డెన్స్ సమీపంలో సర్వీసు రోడ్డులో నిల్చున్న లారీ నెం. ఎపి 16టిఇ-7132 లారీని పోలీసులు తనికీ చేశారు. లారీలో సుమారు 320 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం లోడు ఉన్నట్లు పోలీసులు గుర్తించి లారీని సీజ్ చేశారు. లారీ యజమాని, డ్రైవర్ అయిన నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మంలం వెల్మకన్నెకు చెందిన గంగదేవి అనిల్ లారీ కస్తీ వాయిదాలు కట్టడంలో



ఇబ్బంది పడుతున్న తీరును అదిగమించేందుకు అక్రమ మార్గంలో డబ్బు సంపాదించేందుకు పథకం వేసి తెలుగు రాష్ట్రాల్లో పిడిఎస్ బియ్యం అక్రమ దందాను కర్నాటి దేవి ప్రసాద్ సూచన మేరకు గత కొంత కాలంగాణ కర్నాటక ఫేక్ బిల్స్‌తో కాటేదాన్ నందు లోడ్ చేసి కాకినాడకు తరలిస్తున్నాడు. నకిరేకల్‌కు చెందిన కర్నాటి దేవి ప్రసాద్ మద్య వర్తిగా ఉండేవాడని తమ విచారణలో లారీ డ్రైవర్ అనిల్ ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు లారీని, బియ్యంను సీజ్ చేసినట్లు పోలీస్ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు.

# అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్

**హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 14:**

భారత దేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీ ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వెంపటి శ్రీనివాస్, పొదిల కృష్ణ, గౌని రాజారమేష్‌యాదవ్, తక్కెళ్లపల్లి సైదులు, పిల్లి అంజనేయులు, కుందూరు రాజేందర్‌రెడ్డి, మజహర్ మొయినుద్దీన్, పాండునాయక్, జూపల్లి శ్రీనివాస్, కుక్కల అంజనేయులు, పొంపాటి శ్రీనివాస్, చింతలచెర్వు రంగమ్మ, భానుచందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, నకిరేకంటి



సైదులు, గుర్రం అమరేందర్‌రెడ్డి, గడ్డం రమణయ్య, నామిని సుధాకర్, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, బూడిద విజయ్, దుండిగల నర్సింహా, గార్లపాటి గోవర్ధన్, అబ్బాస్, వసంత్‌కుమార్, పూర వెంకటయ్య, సాజిద్, రంజిత్, నాగేష్, బొంగరాల ఏసురాజు, రువ్వ వెంకటేశ్వర్లు, గౌతమ్, జానీ, చందు, శ్రీకాంత్ అనిల్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ అధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 14:**

అనుముల మండల టీడీపీ అధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతిని హాలియాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హాలియాలోని బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మువ్వ అరుణ్‌కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మండల అధ్యక్షులు మందా తిరుపతయ్య, పాతనబోయిన సద్దెయ్య, కంచర్ల వెంకన్న, కర్నె రమణారెడ్డి, కలకోట నరేందర్, శ్రీనయ్య, అబ్బాస్, అలియా, బుజ్జి రవి తదితరులు పాల్గొన్నారు. – ఏకే పౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన అనిల్‌కుమార్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చల్లా మట్టారెడ్డి, డేవిడ్ రాజు, మన్నెం వెంకటేశ్వర్లుయాదవ్, నామా లింగయ్య, సల్మాన్ రాజు, జానీ, బారుపాటి సైదులు, మహేష్, కొత్తపల్లి ప్రసాద్, ఖలీల్, కళ్యాణ్, జానీ, మన్నెం కోటి, మోకరాల అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్ఆర్‌పీఎస్, ఎమ్ఈఎఫ్ అధ్వర్యంః హాలియా మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్ఆర్‌పీఎస్, ఎమ్ఈఎఫ్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మందాహాలియా



మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్ఆర్‌పీఎస్, ఎమ్ఈఎఫ్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మందా సైదులురావుగౌతమ్, గడును సైదేష్‌మాదిగ, గార్లపాటి ప్రసాద్‌మాదిగ, నకిరేకంటి సైదులుమాదిగ, అనుముల ఏడుకొండలు, మద్దిమడుగు కిశోర్, మెదరి కిరణ్, గోవర్ధన్, నగేష్, లింగయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**అడవిదేవులపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొత్తనందికొండ గ్రామ సర్పంచ్ రమావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని కొత్త నందికొండ గ్రామపంచాయతీ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, దళితబంధు పథకంతో దళితులు ఆర్థికాభివృద్ధి సాధించి సమాజంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ రాజ్యాంగంవల్లనే దేశం సుస్థిరంగా ఉందన్నారు. సమసమాజ స్థాపన కోసం, సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేని కొనియాడారు. ఈ కార్యక్రమంల ఉప సర ్పంచ్ స్వామి, శ్రీను, కార్యదర్శి శారద, యూత్ లీడర్ మధురాథోడ్, హాతీరాం శివ, చందర్, శ్రీను, రాజేందర్‌మోతియా, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## విగ్రహావిష్కరణకు డిండి నుంచి తరలిన నేతలు

**డిండి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణకు డిండి మండలం నుంచి ప్రత్యేక బస్సులో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కందేటి చంద్రశేఖర్, ఎంపిడిఓ గిరిబాబు, ఇన్‌చార్జి ఎంపిఓ శ్రావణ్‌కుమార్, స్థానిక సర్పంచి మేకల సాయమ్మకాశన్న, వైస్ ఎంపిపి గోరెటి పూలమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, మహిళలు తరలివెళ్లారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



పవిత్ర రంజాన్ మాసం సందర ్భంగా పట్టణంలోని 25వ వార్డు సీతారాంనగర్‌కాలనీలో ఉన్న మదీనామసీద్‌లో వార్డు కౌన్సిలర్ అస్మానజీర్‌బేగం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతోపాటు నిరుపేద ముస్లింలకు రంజాన్‌తోఫా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకునే రంజాన్‌పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో మసీద్ కమిటి అధ్యక్షులు మహ్మద్‌యాసిన్, అజ్జు, అఖిల్, లతీఫ్, రహీం, ఖయ్యూం, సాజిద్, తఫీక్, నాగుల్, ఉమర్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ



**హుజూర్‌నగర్‌రూరల్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, ఆర్డీవో వెంకటరెడ్డి, ఎంఆర్‌వో జయశ్రీ, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్, ఎంపివో లా వణ్య, సూపరిండెంట్

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

**హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 14:**



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా హాలియా మున్సిపాలిటీ 2వ వార్డుకు చెందిన యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి 50 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త లింగాల ప్రభాకర్, కదారి సైదులు, పల్లే రవి, అంజద్‌ఖాన్, లింగాల యశ్వంత్, పేరూరు గోవిందు, దుబ్బాకుల సైదులు, లింగాల మహేష్, డీఎస్‌పీ నాయకులు లింగాల రామకృష్ణ, తలారి లక్ష్మణ్, కత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లు తగిలి రెండు గెదేలు మృతి

**హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 14**



ః విద్యుత్ వైర్లు తగిలి రెండు గెదేలు మృతి చెందిన సంఘటన అనుముల మండలం వీర్లగడ్డతండా గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందినవిద్యుత్ వైర్లు తగిలి రెండు గెదేలు మృతి చెందిన సంఘటన అనుముల మండలం వీర్లగడ్డతండా గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రమావత్ అమర్‌సింగ్ రైతు యొక్క రెండు గెదేలు నీళ్లు తాగడానికి వ్యవసాయ వాగులోకి వెళ్లగా అక్కడ కిందకు వెలాడుతున్న విద్యుత్ వైర్లు తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. గెదేల విలువ సుమారు 1.40 లక్షల రూపాయలు ఉంటుందని దీంతో రైతు సోకసంద్రంలో మునిగిపోయాడు.

## విగ్రహావిష్కరణకు తరలిన నేతలు

**కట్టంగూర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణకు మండలం నుంచి ప్రత్యేక బస్సులో బయలుదేరి వెళ్లారు. ఈమేరకు శుక్రవారం ఉదయం ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్‌లు జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని మన హైద్రాబాద్ నగరంలో ప్రతిష్టింపజేయడం ఎంతో సంతోషమని, అది సిఎం కెసిఆర్ ఘనతేనన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహా, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిరిగిరి కుమార్‌రెడ్డి, ఎంపిఓ మహ్మద్ అథర్ ఫర్వేజ్, ఎపిఎం చౌగోని వినోద, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలకు ప్రాణం పోసిన అంబేద్కర్

**అడవిదేవులపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

ప్రపంచంలోనే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని భారత దేశానికి అందించి ప్రజాస్వామ్యానికి ప్రాణం పోసింది డాక్టర్ అంబేద్కర్ అని ఎంపిపి బాలాజీనాయక్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు పూలమాలలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగాఎంపిపి బాలాజీనాయక్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా భారతదేశానికి దిశ నిర్దేశం చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచానికి ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని మనకు అందించి స్వేచ్ఛనిచ్చారన్నారు. అనంతరం మాజీ ఎంపిపి కూరాకుల మంగమ్మ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె ఆధ్వ ర్యంలో కేక్ కట్ చేసి అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందిన వారు కాదని, అందరి వాడని భారతజాతి సొంతమని, కులరక్కసిని కూ కకటి వేళ్లతో పెకలించిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అని అన్నారు. మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కొత్త మరె డ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజా ్యంగ స్ఫూర్తి ప్రదాతను స్మరించుకునేందుకు తెలంగాణ సిఎం కెసిఆర్ రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లో 125 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మహ్మద్ షరీఫ్, సర్పంచ్‌లు జిలకరకుంటతండ సర్పంచ్ పకీరా, భీమ్లానాయక్, రామారావు, ఆంజనేయులు, బండి నర్సింహారావు, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**కట్టంగూర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కట్టంగూర్ ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆయన అడుగు జాడల్లో నడవాలని సూచించారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పటిష్ట రాజ్యాగం వల్లే దేశం సుస్థిరంగా ఉందని, సమ సమాజ స్థాపన కోసం, సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిదని కొనియాడారు. చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యం అని చెప్పింది డాక్టర్ బి.ఆర్.అంబేద్కరేనన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి బాటలోనే పయనించి దశాబ్దాల తెలంగాణ స్వరాష్ట్ర కాంక్షను సీఎం కేసీఆర్ నేతృత్వంలో సాకారం కావడం జరిగిందని వారు పేర్కొన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లోనే నడుచుకుంటూ తెలంగాణను అభివృద్ధి పథంలో దేశానికే ఆదర్శం అని వారు పేర్కొన్నారు. అదేవిధంగా బిఆర్ఎష్ మండలపార్టీ కార్యాయలంలో కూడా అంబేద్కర్ జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈకార ్యక్రమంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీత, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పోగుల నర్సింహ, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, సర్పంచులు చిన్నపాక పరశురాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తుల నరేందర్, నల్లమాద సైదులు, గుండగోని రాములుగౌడ్, సైదిరెడ్డి, సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, ఎపిఎం చౌగోని వినోద, ఎపిఓ కడియం రాంమోహన్, సీనియర్ అసిసె ంట్ సత్యనారాయణ, పొడిచేటి శేఖర్, ముత్తయ్య పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

**కట్టంగూర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసి యావత్ ప్రపంచానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని టిపిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించిన ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా నర్సింహ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు యువత పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ రెఫరెండమ్ సర్పంచి గద్దపాటి దానయ్య, మండల కాంగ్రెస్ నాయకులు ముక్కాముల శేఖర్, బొజ్జ శ్రీనివాస్, ఊట్కూరి శ్రీనివాస్, టిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులుయాదవ్, న్యాయవాది మేడి విజయ్‌కుమార్, ఊట్కూరి రాజశేఖర్, మేడి వర్ణికరత్న తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్‌నగర్‌లో...అదేవిధంగా మండలకేంద్రంలోని శుక్రవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు మేడి శ్రీనివాస్, ఊట్కూరి శ్రీనివాస్, మేడి మల్లిఖార్జున్, మేడి రాములు, మేడి శంకర్, ఇంద్రకంటి ఉపేందర్, మాతంగి ప్రశాంత్, మైనం శివ, మునుగోటి రామలింగం, మైనం దేవేందర్, ఏర్పుల కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు డిండి ముస్లింల ఘననివాళులు

**డిండి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం డిండి మండలకేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి డిండి ముస్లిం,మైనార్టీ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ముస్లింలు మాట్లాడుతూ అణగారినవర్గాలకు విశేష సేవలను అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిండి ముస్లిం మైనార్టీ సంఘం అధ్యక్షులు ఎం.డి.రషీద్, గౌరవాధ్యక్షులు ఎస్.కె.పీర్‌మహ్మద్, ఎం.ఏ.ఖలీమ్, షబ్బీర్, ఎం.డి.బాసిత్, రహమాన్, మహమూద్, ఎస్.కె.అన్వర్, జవాద్, నసీర్, సిరాజ్, జహంగీర్, జహీర్, మెహరాజ్, సోహెల్, సోహెబ్, అఫ్నాన్, జాని, సోను, సయ్యద్, రజాక్, మిట్టు తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలే లక్ష్యం

**కట్టంగూర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



సేవా కార్యక్రమాలే లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు వెళ్తామని ప్రముఖ వ్యాపారవేత్త, బిఆర్ఎస్ నాయకులు మిట్టపల్లి శివశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని కలిమెర రోడ్డు మాజీ ఉపసర్పంచి, స్వర్గీయ మిట్టపల్లి బాలనర్సయ్య జ్ఞాపకార్థం మినరల్ వాటర్ చలివేంద్రాన్ని వారి కుటుంబసభ్యులు ప్రారంభించారు. ఈసందర్భంగా శివశంకర్ స్వాతి దంపతులు మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం ప్రతిఏటా వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఏర్పాటుచేస్తున్న ట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మిట్టపల్లి సంపతమ్మ, మిట్టపల్లి శ్రీనివాస్, బొజ్జ శ్రీను, సుంకరబోయిన అశోక్, కాడింగు శంకర్, ఆకుల ఆంజనేయులు, గట్టిగొర్ల ఆంజనేయులు, హుస్సేన్, రఘు, పోగుల రమేష్ పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతే అంబేద్కర్ లక్ష్యం

**డిండి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు అంబేద్కర్ అని డిండి తహశీల్దార్ కుందేటి చంద్రశేఖర్, ఎంపిడిఓ గిరిబాబు, సబ్ ఇన్‌స్పెక్టర్ దేరంగుల సైదులు, సర్పంచి మేకల సాయమ్మకాశన్నలు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని మండల తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్స వాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమానత్వం కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కృషి ఎనలేనిదని కొనియాడారు. చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పింది డాక్టర్ బి.ఆర్.అంబేద్కరేనన్నారు. కులవివక్షతనకు తావు లేకుండా అత్యున్నత విలువలతో కూడిన భారతదేశాన్ని తీర్చదిద్దేందుకు అంబేద్కర్ అనుసరించిన ఆశయాలు, కార్యచరణ మహోన్నతమైనవి అని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి బాటలోనే పయనించి దశాబ్దాల తెలంగాణ స్వరాష్ట్ర కాంక్షను సీఎం కేసీఆర్ నేతృత్వంలో సాకారం కావడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిఓ శ్రావణ్‌కుమార్, వైస్ ఎంపిపి గోరేటి పుల్లమ్మ, వివిధపార్టీల నాయకులు బొల్లె శైలేష్, ఎ.టి.కృష్ణ, ఎం.ఏ.ఖలీమ్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, తండు చంద్రయ్యగౌడ్, ఆర్కపల్లి శ్రీనివాసులు, జయరాజు, ప్రేమయ్య, గడ్డమీది సాయి, గాయాల రాఘవేందర్, ఆనంద్, నిరంజన్, ప్రేమ్‌కుమార్, సాగర్ పాల్గొన్నారు.

# కనకదుర్గ ఆలయంలో కిషన్‌నాయక్ పూజలు

**డిండి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



మండలపరిధిలోగల బొలనపల్లి పెద్ద తండా గ్రామంలో నిర్మించనున్న శ్రీకనకదుర్గమ్మ తల్లి దేవాలయ భూమి పూజ కార్యక్రమంలో కేతావత్ బిల్యానాయక్, నేనావత్ కిషన్‌నాయక్‌లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కనకదుర్గమ్మ తల్లి భూమి పూజలో పాల్గొనడం చాలా శుభపరిణామని, బంజారాలు ఎక్కువగా కనకదుర్గమ్మను పూజిస్తారని అమ్మవారి ఆశీస్సులతో అందరు సుఖాసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాట్రావత్ బాలు నాయక్, లోక్యినాయక్, బద్యి, నాను నాయక్, దశరథ, మహ్మద్ ఆలీ, పేటా కొండల్, గోపాల్, కోట్యి, హరినాయక్, కొర్ర నాగరాజు, మోతీలా ల్, మో తిరాం, జైపాల్‌నాయక్, సీతానాయక్, బాస్కర్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

హుజూర్‌నగర్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త

బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతో దేశానికి ప్రమాదంఅని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చ ంద్రశేఖర్ అన్నా రు. శుక్రవారం సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఇంటింటికి సిపిఐ ప్రజా చైతన్యయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రయోజనాలరీత్యా భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ ్వర్యంలో బిజెపి హటావో, దేశ్‌కీ బచావో నినాదంతో ప్రజా ఉద్యమం మొదలుపెట్టామన్నారు. కమ్యూనిజం హోదాను, భావజాలాన్ని ప్రజల మనసు నుండి ఎవరు తీసివేయలేరన్నారు. చరిత్రలో ప్రజల పక్షాన పోరాడి అనేక విజయాలు సాధించిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, జిల్లా కార ్యవర్గ సభ్యులు పాలకూరి బాబు, కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, కొప్పోజు సూర ్యనారాయణ, ఎల్లావు ల రమేష్,



జడ వెంకన్న, దొంతగాని సత్యనారాయణ, పశ్య వెంకటరెడ్డి, చెనగాని సైదులు, మామిడి వెంకయ్య, సోమగాని కృష్ణ, గోపనబోయిన వెంకటేశ్వర్లు, గుండా రమేష్, జక్కుల రమేష్, ఎల్లావుల ఉమ, సుందరి పద్మ, కుడితొట్టి సత్యవతి, కుడితొట్టి స్వామి, బక్కయ్య పాల్గొనా ్నరు.

## ముస్లీం కుటుంబాలకు నూతన వస్త్రాల పంపిణీ

బీబీనగర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



బీబీనగర్ పట్టణంలోని జామ మసీదులో బిఆర్‌ఎస్ పార్టీ ప్రతి ఏటా రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లీం కుటుంబాలకు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఇందులో భాగంగానే శుక్రవారం బాంబినో కంపెనీ యాజమాన్యం సౌజన్యంతో సమకూర్చిన సేమియా ప్యాకెట్స్‌ను సమకూర్చగా జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్లుయు ఎండి.అక్బర్, ఉప సర్పంచు దస్తగిరి బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నారగోని మహేష్, పింగలన్న సేవాధల్ అధ్యక్షులు మోయిన్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు మస్తాన్, వార్డు సభ్యులు, ముస్లీం మత పెద్దలు ఫరీద్, ఖాజా మోహినోద్దిన్, మిస్బా, కుతుబుద్దిన్, కరీం, అస్గర్ అలీ తదితరులున్నారు.

## అగ్ని ప్రమాదాలు నివారించాలి

మేళ్ళచెరువు ఏప్రిల్ 14 ప్రభాతవార్త



స్థానిక మైహోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ప్రాంగణంలో శుక్రవారం జాతీయ అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమాల ప్రారంభ సభలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ అగ్నిప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు కార్మికులు, ఉద్యోగులందరు తగు జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా ఎండాకాలంలో అగ్ని ప్రమాదాలుజరగకుండా చూసేందుకు వారం రోజులపాటు అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ొలుత జ్యోతిప్రజ్వలన నిర్వహించి పతాకాన్ని ఆవిష్కరించారు. అగ్ని ప్రమాదాల నివారణ, అవగాహన కరపత్రాలను ఆవిష్కరించి కార్మికులు, ఉద్యోగులకు అందరికీ అందజేశారు. ఈార్యక్రమాలలో పరిశ్రమ అధికారులు డాక్టర్ నాగేశ్వరరావు, సూర్యనారాయణ, రవి, సాంబయ్య, లక్ష్మయ్యతోపాటు అన్ని విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అయ్యప్ప జన్మదిన వేడుకలు

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త



నేరేడుచర్లలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక పాత రామాలయంలో అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాలలో గురుస్వాములు అయిల శ్రీను, కాటూరు సైదయ్య, చిల్లేపల్లి వెంకన్న, శ్రీను, ప్రభాకర్‌రెడ్డి, కిశోర్, సురేష్, సత్యనారాయణరెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, సతీష్, సాయి, అజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఫలాలను అందించిన ఘనత కాంగ్రెస్‌దే

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



దేశంలో ఆర్థిక అసమానతలను రూపుమాపి అందరికి ఆర్థిక సమానత్వం కల్పించేందుకు బిఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని, దీని ఫలితంగానే దేశ ప్రజలు నేడు సుభిక్షంగా ఉన్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏపూరి సతీష్ అన్నారు. బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను టి.పిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎండి.అక్బర్ అలీ, రాసమల్ల యాదయ్య, గుత్తా రవీందంరెడ్డి, రత్తిపల్లి యాదయ్య, గోపాల్, శివయ్య, జక్కిడి చంద్రారెడ్డి, రఘు, వినోద్, గోవర్ధన్, రమేష్, శ్రీనివాస్, శంకరయ్య, రాజు, సత్తయ్య, సత్యనారాయణ, కృష్ణ, శేఖర్, శ్రీను, గోపాల్ తదితరులున్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని శుక్రవారం నేరేడుచర్లలో అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కారా ్యలయంలో, మార్కెట్ కమిటి కార్యాలయంలో, కాంగ్రెస్‌పార్టీ, బిజెపి, సిపిఐ, టివీస్ యుటిఎఫ్, నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాల వేసి ఘనంగానిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా భీంరావు అంబేద్కర్ జయంతి

నేరేడుచర్లరూరల్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త



భారతరత్న డాక్టర్ భీంరావు అంబేద్కర్ 132వ జయంతిని నేరేడుచర్ల మండలాల్లోని పెంచికల్‌దిన్న, దిర్శించర్ల, కల్లూరు, ముకుందాపురం, సోమారం తదితర గ్రామాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచనాకమిటిలో 7గురు సభ్యులు ఉన్నప్పటికీ అంబేద్కర్ ఒక ్కరే రాజ్యా ంగాన్ని రచించాడని పేర్కొన్నారు. హైద్రాబాద్‌లో 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం కెసిఆర్‌కు ద క్కిన ఘనత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, దిర్శించర్ల సర్పంచ్ మాగంటి మా ధవి, పంచాయితీ కార్యదర్శి రమ, సైదులు, పెంచికల్‌దిన్న జై భీంకమిటి సభ్యులు ఊటూ ్కరి సైదులు, పెద్దపంగ సైదులు, పెద్దపంగ రామకృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను అమలు చేయాలి

మేళ్ళచెరువు ఏప్రిల్ 14 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో, తహసిల్దార్ కార్యాలయంలో శు క్రవారం డాక్టర్ బాబాసాహెబ్‌అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మహ ్మద్ ఇసాక్‌హుస్సేన్, తహసిల్దార్ కొల్లుదామోదర్‌రావు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పవిత్ర ఆశయాలను అమలు చేసేందుకు ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలని పిలుపునిచా ్చరు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో ఎస్‌ఐ సురేష్‌యాదవ్, ఎంపివో వీరయ్య, గార్లపాటి వాసుదేవరావు, అన్నిశాఖల అధికారులు, సిబ్బంది,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణకు తరలివెళ్లిన ప్రజాప్రతినిధులు

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత ్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 127వ విగ్రహావిష్కరణకు శు క్రవారం నేరేడుచర్ల పట్టణ, మండలం నుండి ప్రజాప్రతినిధులు ఆర్టీసి బస్సులో తరలివెళ్లారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం, తహసిల్దార్ వి.సరిత, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, ఎంపిడివో శంకరయ్యలు జెండా ఊపి ప్రారంభించగా కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలువురు ప్రజాప్రతినిధులు హైద్రాబాద్‌కు తరలివెళ్లారు. ఎంపివో విజ

యకుమారి, ఆర్‌ఐ ప్రవీణ్‌తోపాటు పలు గ్రామాల కార్యదర్శులు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, మండలపరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు..భారీగా ద్విచక్రవాహనాల ర్యాలీ

మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

నవభారత నిర్మాణ, రాజ్యాంగ ప్రధాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.అర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు, శోభయాత్ర షెడ్యూల్‌కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మాడ్గుల శ్రీనివాస్, కొత్తపల్లి బాబాబురావు అధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా డాక్టర్ జాడి రాజు, బిసి ఉద్యోగుల సంఘం నాయకులు మారం శ్రీనివాస్‌లు పాల్గొని అంబేద్కర్ జీవిత చరిత్రను కొనియాడారు. పట్టణ ఎన్‌ఎస్‌పి క్యాంపు నుండి శకుంతల థియేటర్ వద్ద మహాత్మాజ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ చర్చి రోడ్డు లోపల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి 300ల ద్విచక్రవాహన ర్యాలీగా అర్డీఓ కార్యాలయం నుండి రాజీవ్‌చౌక్ మీదుగా గణేష్‌మార్కెట్ అంబేద్కర్ విగ్రహానికి మహిళలతో పూలమాలలు వేయించి రైతు బజార్ అవరణలో గల అంబేద్కర్ విగ్రహం ఎదుట 10కిలోల బారీ కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో సంఘం చౌరవ అధ్యక్షులు చిన్నపంగ గోపయ్య, విద్యుత్ ఎఇ ధైద శ్రీకాంత్, కవి గాయకులు రావిరాల అంజయ్య, బైరం బాలరాజు, గోలి కృష్ణ, నరసింహా, బూర్గ జ్ఞానప్రకాష్, పరుశురాం, పేరుపాక కృష్ణ, గుడిపాటి శ్రీరాములు, వెంకటరత్నం, ఎం.సైదులు, మల్లయ్య, మహిళలు మాడ్గుల లలిత, రావిరాల జయమ్మ, జాడి ఉమా, పద్మ, కోడిరెక్క శైజల, స్వర్ణలత, కొత్తపల్లి ఝూన్సీరాణీ, గోలి అశ్విత తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు బంగారు గొలుసు దొంగలు అరెస్ట్: సిఐ నర్సింహ్మారావు

మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మహిళల మెడల నుంచి బంగారు గొలుసులు దొంగిలించే ముగ్గురు చైన్‌స్నాచర్‌లను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్‌కు పంపినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ టూటౌన్ సిఐ నర్సింహ్మారావు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి(సాగర్), నేతాపురం గ్రామానికి చెందిన సంద్రాల అశోక్, నాగబోయిన కోటి, కడియాల బావ్‌సింగ్‌లు ముగ్గురు స్నేహితులు..వ్యసనాలకు, బెట్టింగ్‌లకు బానిసలుగా మారిన ముగ్గురు గత కొంతకాలంగా వేర్వేరు పనులు చేస్తూ పట్టణంలోని శాంతినగర్‌కాలనీలో నివాసముంటున్నారు. వారు సంపాదించే డబ్బులు సరిపోక సులభంగా డబ్బులు సంపాదించాలనే దొంగతనాలకు దిగారు. ఇదే అదనంగా శ్రీనిధికాలనీలో కిరాణాషాపు నడిపిస్తున్న మహిళ మెడలో బంగారు గొలుసు గుర్తించి మూడు రోజుల పాటు రెక్కి చేశారు. ఈనెల 4న పల్సర్ బైక్‌పై షాపు దగ్గరికి వెళ్లి సిగరేట్ కావాలని అడగ్గా షాపులోకి వెళ్తున్న మహిళ మెడ మీద ఉన్న మూడు తులాల బంగారం గొలుసు లాక్కొని బైక్‌పై పారిపోయారు. మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అద్దె గదిలో నివాసమున్న ముగ్గురిని శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు



తెలిపారు. వారి నుండి రూ.1.2లక్షల విలువ చేసే బంగారు గొలుసు, పల్సర్ బైక్, మూడు సెల్‌ఫోన్లు స్వాధీన పర్చుకున్నట్లు పేర్కొన్నారు. కేసును చేధనలో ప్రతిభ చాటిన సిఐ నర్సింహ్మారావు, ఎస్ఐ కృష్ణయ్య, హెడ్‌కానిస్టేబుల్ పి.వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు నరేష్‌కుమార్, ఎం.రామకృష్ణ, డి.రాగ్యానాయక్, పి.ధనుంజయ, కళ్యాణ్, ఎం.నాగేశ్వరరావులను మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి అభినందించారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

త్రిపురారం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132 జయంతి వేడుకలను మండలకేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు కుల, ప్రజసంఘాల అధ్వర్యంలో గ్రామపంచాయతీల్లో శుక్రవారం ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతితో పాటు కులమతాలకతీతంగా, అన్ని వర్గాల సంక్షేమం కొరకు రూపొందించిన రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక అంశాలు నేడు పాలకులకు భగవద్గీతలాగా దిశా, నిర్ధేశం చేస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పాండమ్మ, జడ్‌పిటిసి ధనావత్ భారతి, ఎంపిడిఓ అలివేలుమంగమ్మ, ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, వైస్‌ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, ఎంపిఓ దూపాటి బిక్షంరాజు, బిఅర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ధనావత్ భాస్కర్‌నాయక్, కార్యాలయ పర్యవేక్షకులు సత్యప్రభ, కో-అప్షన్ సభ్యులు ఎస్‌కె హుస్సేన్, తాటి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అధన్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఅర్‌అంబేద్కర్ 132వ జయంతి వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి అధ్వర్యంలో శుక్రవారం గనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాండమ్మ, జడ్‌పిటిసి భారతి, వైస్‌ఎంపిపి మట్టయ్య, నాయకులు భాస్కర్‌నాయక్, సర్పంచ్ వీరయ్య, వెంక ట్రాంనాయక్, సైదులు, రవి, పద్మ, బాలకృష్ణలున్నారు. అదే విధంగా డిఎస్‌పి అధన్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం డాక్టర్ బిఅర్ అంబేద్కర్ జయంతి వేడుకలను దళితశక్తి ప్రోగ్రాం(డి.ఎస్.పి) అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మామిడి శ్రీనివాస్, అవిరెండ్ల శివ, సోమశేఖర్, వినోద్, అనంద్, హన్మంతు, సలీమ్, జానీ, స్వామినాయక్‌లున్నారు. అదే విధంగా దుగ్గేపల్లి గ్రామంలో శుక్రవారం డాక్టర్ బిఅర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిఎస్‌పి పరిక నాగభూషణం, అంజిబాబు, మహేందర్, మేకల వెంకట్‌లున్నారు. అదే విధంగా మండలంలోని గ్రామపంచాయతీలలో డాక్టర్ బిఅర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, కలగాని శ్రావణ్, రమేష్‌రెడ్డి, నామరాజు, గుండ్లపల్లి సుని తవెంకట్‌రెడ్డి, బాల్తి పద్మ, సుశీల్‌నాయక్, గజ్జెల కోటిరెడ్డి, చెవుల రామయ్యయాదవ్, పంచాయతీ కార్యదర్శులు కోడిరెక్క రాఈజేందర్, ఎస్‌కె జాఫర్, అవినాష్, రాధిక, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ రెడ్డికి నివాళులు అర్పించిన మాజి ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 14 ప్రభాతవార్త

మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు నీరుడు అశోక్ రెడ్డి తండ్రి నీరుడు గోపాల్ రెడ్డి ప్రధమ వర్థంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నకిరేకల్ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట



మండల బిఆర్‌ఎస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి

దామరచర్ల ఏప్రిల్ 14 ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం దామరచర్ల మండలంలో ఘనంగా నిర్వహించారు. దామరచర్ల తహసిల్దార్ కారా ్యలయం, మండలపరిషత్ కార్యాలయంతో పాటు అన్నిగ్రామాలలోని అంబేద్కర్ విగ్రహాలకు రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ జాతికి చేసిన అభు ్యన ్నతిని కొనియాడారు. ఆయన అందించిన ఫలాలతోనే నేడు బడుగు, బలహీనవర్గాలవారు అభ్యున ్నతి సాధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గణేష్, ఎంపిడివో కృష్ణమూర్తి, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు వీర కోటిరెడ్డి, పడిగపాటి కోటిరెడ్డి, డి.వెంకటేశ్వర్లు, ఎస్‌కె.నాగుల్‌మీరా, కాంగ్రెస్ పార్టీకి చెందిన గాజుల శ్రీనివాస్, గాలం వెంకన్న, కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన వినోద్‌నాయక్, దయానంద్, జనసేన నాయకులు వడ్లపల్లి పూర్ణచందర్‌రావు, పిచ ్చయ్య, హరినాయక్, మహేష్, దళిత సంఘాల నాయకులు బైరం గోపి, కొమ్ము దాసు, గోపాల్, తాళ్లపల్లి విజయ్, వసంత్‌కుమార్, సందాల శంభయ ్య, సదానందం, మధు, సందీప్, మాళోతు శివ తదితరులుపాల్గొన్నారు.

## బిఅర్ అంబేద్కర్ స్ఫూర్తితో అభివృద్ధి సాధిస్తాం

ఉట్లపల్లి(మిర్యాలగూడ రూరల్), ఏప్రిల్ 14 ప్రభాతవార్త



బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పోరాటం చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఅర్ అంబేద్కర్ స్ఫూర్తితో అన్ని వర్గాలను చేరదీసి అభివృద్ధి సాధిస్తామని మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి సర్పంచ్ తక్కెళ్లపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బిఅర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నిరంజన్‌తో కలిసి అన్నదానం, రక్తదానం శిబిరాలను నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ యువత డాక్టర్ బిఅర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించేందుకు ముందుకు రాగా..అనే విధాల సహకరించి వేడుకలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, ఎంపిటిసి కళమ్మశ్రీనివాస్, కృష్ణమూర్తి, కానిస్టేబుల్ కొమ్ము రవి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ

### హాజరైన మాజీ సిబిఐ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ

మిర్యాలగడ రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెంలో శుక్రవారం ఫ్రెండ్స్ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఅర్ అంబేద్కర్ విగ్రహా అవిష్కరణ కార్యక్రమానికి మాజీ సిబిఐ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడి రవికుమార్‌లు హాజరై అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు అంబటి నాగయ్య, ఎంపిటిసి వంకాయలపాటి రత్నకుమారిచలపతిరావు, సర్పంచ్ పేలపోలు శ్రీలత, ఉపసర్పంచ్ మట్టమ్మ, మాజీ సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఎంపిపిలు జిందా, తిరుపతమ్మతో పాటు పేలపోలు శ్రీనివాస్, సైదయ్య, శ్రీనివాస్, రమణారెడ్డి, యాదగిరి, ప్రసాద్‌పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మూలం రాజ్యాంగం -ఎంపిపి

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 14 ప్రభాతవార్త*

డా॥బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు మూలం అని నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని అంబేద్కర్ చిర్తపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి దేశంలో సమసమాజ నిర్మాణానికి అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు,అభివృద్ధికి మూలం అక్షరాస్యత, నాణ్యమైన విద్య అని తన జీవితాన్నే మనకు ఉదాహరణగా నిలిపారని కొనియాడారు.చిరుమర్తి యాదయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దోసాపటి విష్ణుమూర్తి,ఉపస సర్పంచ్ సిరిపంగి స్వామి,ఎంపిటిసి దుబ్బాక పావని శ్రీధర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఐతరాజు యాదయ్య, సిపిఎం నాయకులు కొప్పు శ్రవణ్, టిడిపి నాయకులు చెన్నారపు సత్తయ్య, బిజెపి నాయకులు ముంతా నరసింహా, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండె రవి,



చింత లక్ష్మణ్,చిరుమిర్త సైదులు, చింత రాజు,మంద యల్లయ్య, బిసి నాయకులు బొబ్బిలి మల్లేష్, పుల్లెంల వెంకన్న, అలుగుబెల్లి సత్తిరెడ్డి, ఐతరాజు రామకృష్ణ, చింత యాదయ్య, పొడపంగి అంజయ్య, చెన్నారపు నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నవభారత నిర్మాణ కృషీవలుడు బాబాసాహెబ్ అంబేద్కర్

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 14 ప్రభాతవార్త*

నవభారత నిర్మాణానికి అహర్నిషలు శ్రమించిన కృషీవలుడు, విశ్వజనీయమైన స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావ తత్వాన్ని జోడించి అద్భుతమైన రాజ్యాంగాన్ని రచించడంతో పాటు జీవిత కాలంలో ఎన్నో పోరాటాలు స్వయంగా నడిపిన విశ్వమానవుడు డా॥బిఆర్ అంబేద్కర్ అని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ॥సిహెచ్ గోపాల్ రెడ్డి కొనియాడారు.శుక్రవారం అంబేత్కర్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్సీ,ఎస్టీ సెల్ మరియు ఎన్ఎస్ఎస్ఎల్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాయంలో ఏర్పాటు చేసిన ఉత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.అంబేత్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అధ్యయనం నుండి పోరాటం, పోరాటం నుండి అధ్యయనం పంథాలో ఆయన జీవిత కాలంలో జరిగిన సంఘనలతో మార్పుకు పునాదులు వేశారని కొనియాడారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు ఆచార్యులు తమ



ఉపన్యాసాలను అందజేసి విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ,కుల నిర్మూలన మాపాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డా॥పి.మద్దిలేటి, ప్రొ.ఏ.రవి, ప్రొ.రవి, డా॥ప్రేమ్ సాగర్, డా॥సి.హెచ్ శ్యాంసుందర్, డా॥భిక్షమయ్య,డా॥సైదులు, విశ్వవిద్యాలయ పలు శాఖల అధ్యాపకులు, వివిధ అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



డాక్టర్ భీంరావు అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ని అంబేద ్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, కమీషనర్ శ్రీనివాసరెడ్డిలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభు ్యన్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అశోక్, కౌన్సిలర్ కస్తాల శ్రావణ్, తేజావత్ రాజు, కెఎల్ఎన్.రావు, రాంగోపి, రామారావు, పాండు, దిలీప్‌కుమార్, పున్నయ్య, బాలాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

*మఠంపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

మండలవ్యాప్త ంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కారా ్యలయాలలో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మండలకేం ద్రంలోని ప్రధాన రహదారిపై అంబేద్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి పూలమాలలువేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవలను కొనియాడారు. మండలకేంద్రంలోని ఎస్సీకాలనీలో బిఆర్.అంబేద ్కర్ విగ్రహానికి మాజీ సర్పంచ్ ఆదూరి కిశోర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులరి ్పంచారు. హైద్రాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి గిరిజన సంఘం నాయకులు పెద్ద సంఖ్యలోహైద్రాబాద్ తరలివెళ్లారు. ఈ కార్య క్రమాలలో జడ్‌పిటిసి బాణోతు జగన్‌నాయక్, ఎంపిపి ముడావత్ పార్వతి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, పిండిపోలు రామచం ద్రయ్య, రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణీకులకు మజ్జిగ పంపిణీ

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 14 ప్రభాతవార్త*



భారత రాజ్యాంగ నిర్మాత డా॥బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా నార్కట్‌పల్లి బస్టాండ్‌లో ప్రయాణీకులకు డిపో మేనేజర్ ఎం.వెంకటమ్మ చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేశారు.కార్యక్రమంలో డిపో సిబ్బంది ఎండి.యాసిన్ అలీ, కే.శ్రీనివాస్, చారి, పి.యాదయ్య, ఎన్.రాములు, వి.అనిల్, సుధాకర్, సంతోష్, గోపాల్, సత్తయ్య, జహంగీర్ అలీ, సుజాత, సమత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 14 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి ఎస్సైగా గత కొంతకాలంగా సేవలందించిన బి.రామకృష్ణ ఎస్పీ ఆఫీసుకు బదిలీపై నల్లగొండకు వెళుతున్నందున ఆయనకు పోలీస్ సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.సిఐ శివరాంరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని తన సర్వీసు కాలంలో అందరికీ అందుబాటులో ఉండి సేవలందించారని కొనియాడారు.అదే విధంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సైదాబుబుకు స్వాగతం పలికారు.కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబాసాహెబ్ జయంతి ఉత్సవాలు


*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 14 ప్రభాతవార్త*



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా॥బి.ఆర్.అంబేద్కర్ అని యల్లారెడ్డిగూడెం సర్పంచ్ మేడి పుష్పలత శంకర్ అన్నారు.శుక్రవారం బాబాసాహెబ్ జయంతి సందర్భంగా గ్రామ పంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు ఎల్లందుల మాధురి, కిట్టు,చిక్కుళ్ళ శివ, పనస సతీష్, దండు లక్ష్మీ శంకర్, వరికుప్పల యాదగిరి, సూర అశోక్, బొడ్డుపల్లి రాజశేఖర్, మేడి రమేశ్, దండు జగన్, పట్ల శాంతి సుదర్శన్, కోఆప్షన్ సభ్యులు చిక్కుల రాములు, గ్రామ పంచాయితీ కార్యదర్శి , సిబ ్బంది, స్థాణిక నాయకులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం - ఎంపిపి

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 14 ప్రభాతవార్త*



మండలంలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కోనుగోలు చేస్తామని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి,మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి మండలంలోని యల్లారెడ్డిగూడెం, నార్కట్‌పల్లి గ్రామాలలో ధాన్యం కొంనుగోలు కేంద్రాలను ప్రంభించి మాట్లాడారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, మేడి పుష్పలత శంకర్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దోసాపటి విష్ణుమూర్తి, మార్కెట్ వైస్ చైర్మన్ కొండూరు శంకర్,ఎంపిటిసి దుబ్బాక పావని శ్రీధర్, ఆయా గ్రామాల టిఆర్ఎస్ నాయకులు, రైతులు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబాసాహెబ్ జయంతి ఉత్సవాలు

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 14 ప్రభాతవార్త*



ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా॥బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు.మండలంలోని మండల ప్రజా పరిషత్ మరియు ఎమ్మార్వో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేదంర్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన జీవితం మనందరికీ ఆదర్శవంతమని సమాజోద్ధరణకు ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమాలలో ఎమ్మార్వో సైదులు, ఎంపిడిఓ యాదయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు

*చిట్యాల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను చిట్యాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక కనకదుర్గ దేవాలయం సమీపంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత బహుజన నాయకుల ఆధ్వర్యంలో డిజె సౌండ్లతో ప్రధాన రహదారులపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, గార్లపాటి శేఖర్, బిజెపి నాయకులు మాసా శ్రీనివాస్, ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి, పోకల అశోక్, కుక్కల భిక్షం తదితరులు పాల్గొన్నారు. వైఎస్ఆర్‌టిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి పోకల అశోక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పల్లె రాజేందర్‌గౌడ్, మేడబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, గోపాల్, శేఖర్, వెంకట్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**సీపీఎం, కెవిపిఎస్‌ల ఆధ్వర్యంలో:**

దళిత ప్రజా ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. శుక్రవారం కెవిపిఎస్, సీపీఎంల ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అవిశెట్టి శంకరయ్య, జిట్టా సరోజ, నారబోయిన



శ్రీనివాసులు, రుద్రారపు పెద్దులు, ఐతరాజు నర్సింహ, ఈసం రాజు, వీరయ్య తదితరులు ఉన్నారు.

**సిపిఐ ఆధ్వర్యంలో:**

సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్‌కె షరీఫ్ అధ్యక్షతన అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయసాధన కోసం రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎండి అక్బర్, దుబ్బ విఘ్నేశ్వర్, జిల్లా సత్యం, మేకల భిక్షం, దేశగాని బాలరాజ్, బాల్‌రెడ్డి, రావుల చిన్న వెంకన్న, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో:**

దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 132వ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్, జిల్లా కార్యదర్శి పోకల దేవదాస్, మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, గార్లపాటి రవీందర్‌రెడ్డి, జంపాల వెంకన్న, చికిలంమెట్ల సైదులు తదితరులు ఉన్నారు.

**బిఎస్పీ ఆధ్వర్యంలో:**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని బిఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, జిట్టా నర్సింహరాజు, గ్యార శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**సమగర మోచి కుల సంఘం ఆధ్వర్యంలో:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సమగర మోచి కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాసా శ్రీనివాస్, చంద్రగిరి రవికుమార్, మాస రమేష్, దొంతుల నవీన్, చంద్రగిరి శివ, మదన్, భద్రకోట శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో:**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి, భారతరత్న అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీనివాస్, కోళ్ల స్వామి, జిట్ట కృష్ణ, మాస శ్రీనివాస్, పాల రవి, మల్లేష్, జిట్ట విష్ణు సుంచు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయస్వామి దుకాణాలకు బహిరంగ వేలం

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



మండలంలోని వెలిమినేడు గ్రామంలో జాతీయ రహదారి పక్కనే వేంచేసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద 2023-24 సంవత్సరానికి కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, కూల్‌డ్రింక్స్ అమ్మకం, కొబ్బరి చిప్పలు సేకరించుకుని హక్కుకై ఈ నెల 21న ఉదయం 11:30 గంటలకు దేవస్థాన కార్యాలయం నందు టెండర్, బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో పాల్గొనదలచే వారు 2023, మే 10 నుండి 2024, మే 9వ తేదీ కాలపరిమితికి గాను రూ. 2 లక్షల డిడి లేదా నగదు డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు.

# అంబేద్కర్ జీవితం స్పూర్తిదాయకం

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



యువత అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని స్పూర్తిగా తీసుకుని ఆదర్శంగా నిలవాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్దుడు అన్నారు. మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశానిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి అని, సమాజంలో బహుజనులు అభివృద్ధి చెందడానికి కృషి చేసిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఉయ్యాల లింగస్వామిగౌడ్, కోరబోయిన లింగస్వామి, పాకాల సత యనారాయణ, రూపని నర్సింహ, సిద్దగాని అశోక్, వెంకన్న, నర్సింహ, లింగయ్య, బొడిగ ప్రసాద్, పొలిమేర రవికుమార్, మహేష్, సూరి, అర్జున్, పవన్, మల్లేష్, సాయి, శేఖర్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

ఓబీసీ వర్గాల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని బీజేపి మండల ప్రధాన కార్యదర్శి బొడిగె లక్ష్మయ్యగౌడ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఓబీసీ మోర్చా మండల కోఆర్డినేటర్ సోమగోని నర్సింహగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం పల్లె పల్లెకు ఓబీసీ ప్రతి ఇంటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలిపే ప్రచార కరపత్రాలను పార్టీ శ్రేణులతో కలిసి పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీలకు మేలు జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం



అనేకక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి అమలు చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పి బిజెపిని గెలిపించాలని కోరారు.

**బిజెపి ఆధ్వర్యంలో....**

భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలో బీజెపి ఆధ్వర యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో బూత్ కమిటీ అధ్యక్షులు నార్సింగ్ వెంకటేష్‌గౌడ్, గరిషె లింగస్వామి, బిజెవైఎం మండల అధ్యక్షుడు గరిషె నరేష్, మాజీ బూత్ అధ్యక్షుడు బుస్సు నర్సింహ, మాజీ వార్డు సభ్యులు నీల నరసింహ, బిజెపి నాయకులు మైల పరమేష్, సిందం లింగస్వామి, అచ్చిన వెంకటేష్, రెడపాక రాజశేఖర్, బొడిగె లింగస్వామి, కొయగూర నరేష్, కళ్లెం రమేష్, రాచకొండ లింగస్వామి, బొబ్బల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ పరామర్శ

*చిట్యాల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



పట్టణంలోని 8వ వార్డు సంజీవ్ నగర్‌కు చెందిన జిట్ట నరసమ్మ మరణించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, నాయకులు సిలివేరు శేఖర్, రుద్రవరం యాదయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, చిత్రగంటి ప్రవీణ్‌లు ఉన్నారు.

# అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ పేర్కొన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశంలో వివక్షతను రూపుమాపి సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దుబ్బ పద్మకుమారస్వామి, పంచాయితీ కార్యదర్శి ఎం. కృష్ణయ్య, వార్డు సభ్యులు బొడిగె బాలరాజు, బుస్సు లింగస్వామి, ఎస్ఎంసి చైర్మన్ బత్తుల నర్సింహగౌడ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మారగోని శివశంకర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి కోయగూర నర్సింహ, మాజీ ఉపసర్పంచ్ నార్సింగ్ వెంకటేశం, బిల్ కలెక్టర్ మేడి సుధాకర్, మస్కు వెంకటేష్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ అన్నారు. మండలంలోని ఉరుమడ్ల, చిన్నకాపర్తి గ్రామాల్లో రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని దివాళా తీయించారన్నారు. అంతకు ముందు రైతు సంఘం జెండాను ఆ సంఘం నాయకులు బెలిజ మల్లయ్య, మారయ్యలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు లడే రాములు, కోనేటి రాములు, మామిడి హనుమంతు, లోడె విష్ణుమూర్తి, హనుమయ్య, రూపని రాములు, కురుపటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

*చిట్యాల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



మున్సిపాలిటీ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలామలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మున్సిపల్ కమీషనర్ రామదుర్గారెడ్డి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, కోఆప్షన్ సభ్యులు ఎండి జమీరోద్దీన్, పాటి మాధవరెడ్డి, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, సిలివేరు శేఖర్, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, రుద్రవరం యాదయ్య, పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, చిత్రగంటి ప్రవీణ్, జిట్టా శేఖర్, ఆరూరి సత్తయ్య, నగేష్ పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళులు

*మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల అశ్యాతి డాక్టర్ బిఅర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పటన్టణంలోని రైతుబజార్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నలన్లమోతు భాస్కర్‌రావు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌ల అధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు రాజకీయ పార్టీలు, ఉద్యోగ, కుల ప్రజా సంఘాల బాధ్యులు అంబేద్కర్‌కి నివాళులర్పించి వెనుకబడిన తరగతులు, కులాలు, తెగల సంక్షేమం కొరకు అయన రూపొందించిన రాజ్యాంగ ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. హైద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణకు నియోజకవర్గం నుండి బయలుదేరిన 6 బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మట్టపల్లి సైదులుయాదవ్, పాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, పత్తిపాటి నవాబ్, ఖాదర్, దుర్గారావు, గోవింద్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, కమిషనర్ రవీంద్రసాగర్, మున్సిపల్‌శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ బిఅర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా అయన చిత్రపటానికి ఎంపిపి నూకళ సరళహన్మంతరెడ్డి, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి, ఎఇ అదినారాయణ, సీని యర్ అసిస్టెంట్ భరద్వాజ్‌లున్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో బిఅర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయవంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ఎం.కిరణ్‌కుమార్, సూ పర్‌వైజర్లు గిరిప్రసాద్, సిబ్బంది రవిలున్నారు. బిజెపి పార్టీ అధ్వర్యంలో డాక్టర్ బిఅర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రకాష్‌నగర్, శాంతినగర్, గాంధీనగర్, భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో అయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ అసెంబ్లీ అసెంబ్లీ నియోజకవర్గ పాలక్ కవిత దశరథరాజ్, మిర్యాలగూడ అసెంబ్లీ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్‌నాయక్, రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, పట్టణ అధ్యక్షులు దొండపాటి వెంకట్‌రెడ్డి, బంటు సైదులు, ఎడ్ల రమేష్, పురుషోత్తంరెడ్డి, కనపర్తి స్యప్రసాద్, సీతారాంరెడ్డి, అశోక్‌రెడ్డి, చిలుకూరి శ్యామ్, కొండేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో డాక్టర్ బిఅర్‌అంబేద్కర్ జయంతి సందర్భంగా అయన విగ్రహానికి జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుండిగాల యాదమ్మశ్రీఇవాస్, తడకమళ్ల పిఎసిఎస్ చైర్మన్ పాదూరి సంజీవరెడ్డి, చిరుమామిళ్ల వేణుగోపాల్‌రావు, ఉపసర్పంచ్ మల్లెబోయిన సుధాక్, బిఅర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చిమట అంజనేయులు, డివిజన్ సంఘం ప్రధానకార్యదర్శి చిమట ఎర్రయ్యయాదవ్, బంటు ఎల య్య, యాగా శ్రీను, రామాంజి సైదులు, కొండేటి వెంకటేశ్వర్లు, కొండేటి చంద్రయ్య, మటన్టయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా టిడిపి కార్యాలయంలో డాక్టర్ బిఅర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు జాతీయ పార్టీ క్రమశిక్షణ సభ్యులు , పార్లమెంటన పరిశీకులు, నియోజకవర్గ ఇంచార్జి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణపార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, నాయకులు నసీరోద్దీన్‌బాబా, చిలకల వెంకన్న, గోపాలకృష్ణ, సైదులు, రావిరాల నాగేందర్, అనంతరం రాములు తదితరులు పాల్గొన్నారు.





# జోడో యాత్రకు ప్రజానీరాజనాలు..అశేషంగా తరలివస్తున్న ప్రజలు

## -మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి

*మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం నింపేందుకు పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్‌సే హాత్ జోడోయాత్రకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని ప్రముఖ సామాజికవేత్త, మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ అధ్వర్యంలో మండలంలో చేపట్టిన రెండో విడత జోడోయాత్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని దొండవారిగూడెం, జైత్ర్యాతండా, సామ్యతండాల మీదుగా తక్కెళ్లపాడ్ గ్రామానికి చేరుకున్న యాత్రలో అయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను గాలికి వదిలేసి, తన అనుయాయులకు నియోజకవర్గం దారా దత్తం చేసి అక్రమ వ్యాపారాలతో కోట్లు గడిస్తున్నారన్నారు. వెంచర్లు, క్రషర్ మిషన్లు, నియోజకవర్గంలో ఏ అభివృద్ధి పనులు జరగాలన్న వారి కనుసన్నల్లోనే జరగాలని అధికారులను బెదిరించి పనులు దక్కించుకొని నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అందిన కాడికి దోచుకోవడమే వారి వంతైందన్నారు. ప్రస్తుత వేసవిలో గ్రామాల్లోని ప్రజల దాహార్తిని తీర్చలేని అయన మిషన్ భగీరథ పథకంలో ప్రజలకు మంచినీరివ్వడం లేదన్నారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌనిన్సలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, ఇంద్రకుమార్, నాయకులు చిలుకూరి బాలు, మాజీ సర్పంచులు హన్మంతునాయక్, గుండు నరేందర్, నాయకులు సిద్దూనాయక్ తదితరులు పాల్గొన్నారు.



# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

*ఆలేరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:*

దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద హరితపుత్ర అయ్యప్ప నిర్మాణం ఆవరణంలో ఆయ్యప్ప జన్మదినం సందర్భంగా గురుస్వామి మొరిగాడి వెంకటేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అంబాలా హరీస్, పాశికంటి శ్రీనివాస్, ఆడెపు బాలస్వామి, పత్తి వెంకటేష్, జింకల భరత్, నామాల వెంకటేశ్, ప్రభాకర్ పాల్గొన్నారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని త రించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు య్యలు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 14 ప్రభాతవార్త*



భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డా॥బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు మండలమంతటా ఘనంగా నిర్వహించారు. మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో డా॥అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన కృషి అనిర్వచనీయమని అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయనపట్ల ఉన్న గౌరవాన్ని చాటుకున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కొండరు శంకర్ , స్థానిక సర్పంచ్ మేడి పుష్పలత శంకర్, ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు అనంతరెడ్డి, పాపులు, రమేశ్, మాదగోని రమేశ్, శేఖర్, శంకర్, రమేశ్, సైదులు, శంకరయ్య, రాజశేఖర్, నర్సింహ్మా, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను

## సద్వినియోగం చేసుకోవాలి

*తిప్పర్తి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:*



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధర పొందాలని అన్నారు. మండలంలోని మరిగూడెం గ్రామపంచాయితీలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలు దేశంలో మర్కెడా లేవని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరక్టర్ పాశం సంపత్ రెడ్డి, వైస్ ఎంపిపి ఏనుగు వెంకట్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్, మర్రిగూడెం సర్పంచ్ పోకల సతీష్, రొట్టెల రమేష్, కంచర్ల వివేకానందరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీశైలం, కొండయ్య, జాకటి మోష గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.